మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 28.03.2026 | సంపుటి : 01 | సంచిక : 81 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 28.03.2026 | Volume : 01 | Issue : 81 | Pages : 08 | Cost : 2/- |



విలేకరులు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న

ప్రజావాణి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేకరులు కావలెను.

(అనుభవం గల వారికి ప్రాధాన్యత)

ప్రజావాణి

Ph:9440032006


# కమనీయం.. సీతారామ కళ్యాణం

**మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్సవం**

**పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు**

**రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు**

**పలువురు మంత్రులు, ప్రముఖుల రాక**





**భద్రాచలం,మార్చి 27 :** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతా రాముల కల్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చా రణలతో రఘురాముడి కళ్యా ణం రమణీ యంగా సాగింది. రాము లవా రిని, సీత మ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేం దుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మో గాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణో త్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే మిగతా2లో...

## అయోధ్యలో అద్భుత ఘట్టం

# ఆవిష్కృతం

**బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం**

**తిలకించి, పులకించిన భక్తజనం**



**అయోధ్య,మార్చి 27 :** శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమం దిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శు క్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను మిగతా2లో...

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

- మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్


2లో


2లో

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

**- తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక**

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

- 25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా...
- మేడ్చల్ మునీరాబాద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా...
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా...
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన



**నిజామాబాద్,మార్చి 27 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు.

మిగతా2లో...

## పశ్చిమాసియాలో

# ఘర్షణలు

- హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల..?
- తాజా పరిస్థితులపై సిఎంలో ప్రధాని మోడీ చర్చ



**న్యూఢిల్లీ,మార్చి 27 :** పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్య మంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని మిగతా2లో...

# హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

- యాత్రను ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- బందోబస్తు పర్యవేక్షించిన సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,మార్చి 27 :** హైదరాబాద్ నగరంలో శ్రీరామ నవమి శోభాయాత్రను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఇది కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైందని.. ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు

మిగతా2లో...



## తుంగభద్రలో మునిగి

# నలుగురు మృతి

**కర్నూలు,మార్చి 27 :** తుంగభద్ర నదిలో స్నానానికి దిగి నలుగురు మృతి చెందిన దుర్ఘటన శుక్రవారం కర్నూలు జిల్లా కోసిగి ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద జరిగింది. పెండ్లి వేడుకలో పాల్గొనడానికి కర్నాటకలోని మాన్వికి చెందిన 15 మంది రెండు రోజుల క్రితం కందుకూరు గ్రామానికి వచ్చారు. వివాహం ముగిసిన తర్వాత ఈరోజు ఉదయం వారంతా సరదాగా తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో దిగిన నలుగురు ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

**- కుప్పంలో పలువురికి కుట్టుమిషన్లు పంపిణీ**



**చిత్తూరు,మార్చి 27 :** కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన

మిగతా2లో...

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



## పశ్చిమాసియాలో ఘర్షణలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## కమనీయం..సీతారామ కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబ సమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

## పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

- సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ
- పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం
- పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై 10 తగ్గిస్తూ ఆదేశం




**న్యూఢిల్లీ,మార్చి 27 :** పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగు తున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్‌ల ఎగుమతిపై సుంకాన్ని విధించిం ది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ.. చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుందన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

## ఇరాన్‌పై దాడులు తీవ్రం

- జానావాసలపై దాడిలో 26మంది మృతి



**టెహ్రాన్,మార్చి 27 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఇరాన్‌లోని ఇస్ఫాహన్‌లో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. నివాసాలపై దాడి చేయడంతో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 26 మంది మరణించినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడుల్లో ఏడుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నారని పేర్కొంది.గత నెల 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేసింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, చమురు కష్టాలు మొదలయ్యాయి. ఇక హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. అంతేకాకుండా ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలకు చెందిన ఆయిల్ ట్యాంకర్లను విడిచిపెట్టబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆప్టో-మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎలాన్ చేశారు.

ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షిం చేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయో ధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్య క్షంగా వీక్షిం చారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదా లతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్య భగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

**న్యూఢిల్లీ,మార్చి 27 :**కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు.న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్ట్రాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

**హైదరాబాద్,మార్చి 27 :** వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరఠ్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు. నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని సజ్జనార్ కోరారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు.ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు. ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే విజయవాడ, అనంతపురంలో కూడా తలసేమియా సెంటర్లు ప్రారంభిస్తామని నారా భువనేశ్వరి ప్రకటించారు.

## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,మార్చి 27 :** శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాదబద్ధంగా పండితులు కళ్యాణతో వసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా సీత రాముల కళ్యాణం

- కళ్యాణంలో పాల్గొన్న 150 దంపతుల జంటలు.
- ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతిసారి మార్చి 27**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక తాగూర్ రోడ్డులో గల ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సబ్బుల అధ్వర్యంలో శుక్రవారం రోజు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోరీత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దశావతారంలో ఎడవ అవతారం రావణ సంహరనార్ధమై శ్రీరాముడు వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి శుక్రవారం రోజున పునర్వాసు నక్షత్రంలో కర్ణాటక లగ్గంలో మధ్యాహ్నం 12:00 గంటలకు జన్మించారన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించు కొని పెద్దపెద్ద తాటాకు పందిళు ్ళ వేసి సీతారాముల కళ్యాణం చేస్తారు. ఆయనకు అరటి పండ్లు అంటే అత్యంత ప్రీతికరం. అయనను కొలిచేటప్పుడు తప్పనిసరిగా అరటి పండ్లు సమర్పించ వలెను. రాములోరి కళ్యాణం ఆయనకు వడపప్పు పానకం నైవేద్యాలు చేసి అందరికీ పంచి పెడతారు. అలాగే ఈ కళ్యాణ ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నేడు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులచే నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో సుమారు 150 మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొన్నారు. 1500 మందికి పైగా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కూరెళ్ళ జనార్దన్ గుప్తా ,గౌరవాధ్యక్షులు చందా ఈశ్వరయ్య గుప్తా , ఆలయ కమిటీ సభ్యులు జూలూరు అశోక్ , కిరణ్ , కృష్ణ మూర్తి , మంచి కంటి వెంకటేశం , బాదం ప్రకాష్ , జూలకంటి నారాయణ, పెద్ద ధనుంజయ , తొడుపునూరి సత్యనారాయణ , జిల్లా వెంకటరమణ , పబ్బతి సురేందర్ , చింతల వెంకటేశం , ప్రొద్దుటూరి ఉదయ్ కుమార్ , రాజశేఖర్ , బెలిదె ఆనంద్ , గణేష్ , జూలూరు కిరణ్, ఇమ్మిడి నరేందర్ , ప్రొద్దుటూరు నాగేందర్ , గాదె కృష్ణ , నంగునూరి సందీప్ , బెలిదె ప్రవీణ్ , రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ పసుపునూరి నాగభూషణం , పసుపునూరి మనోహర్ మరియు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి ఆనంద పరవశులైనారు.

# కుక్క దాడిలో గాయపడిన బాలుని పరామర్శించిన ఎమ్మెల్యే...

- కంటి ఆపరేషన్ జరిగింది.. బాలుడు క్షేమం.
- కృత్రిమ కన్ను అమర్చనున్న వైద్యులు.
- చూపు రావచ్చు..రాక పోవచ్చు ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు.
- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 27**నిన్నటి రోజున భువనగిరి పట్టణంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కన్ను కోల్పోయిన మూడేళ్ల బాలుడు ప్రియాన్ష్ ని శుక్రవారం రోజు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో పరమర్శించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఆ బాలుడికి ఆపరేషన్ జరిగింది , ప్రస్తుతం అతను క్షేమంగా ఉన్నాడు. కొద్ది రోజుల తర్వాత వైద్యులు కృత్రిమ కన్ను అమరుస్తారు..కానీ అతనికి కుడి కంటి చూపు తిరిగి రాకపోవచ్చు అని వైద్యులు తెలిపారన్నారు. ఇది చాల భాదాకరమైన సంఘటన అని అన్నారు. కుక్కల బెడదపై అసెంబ్లీ లో కూడా చర్చించడం జరిగిందన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపుతామని, వీధి కుక్కలకు స్టెరైజేషన్ చే పట్టేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఆలేరును అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చి దిద్దుతా...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 27:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026-2027వ ఆర్థిక సంవత్సరం యొక్క బడ్జెట్ ప్రత్యేక సమావేశనికి సంబంధించిన అంశాలను ఇందులో చర్చించిచడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించాం. రోడ్లు , డ్రైనేజీ , స్ట్రీట్ లైట్స్ వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించాం. స్వచ్ఛత పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ , ప్రతి వార్డు పరి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం. తాగునీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగింది. మన పట్టణ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలి. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం మన బాధ్యతన్నారు.ప్రతి వార్డులో ప్రాథమిక సదుపాయాలు మెరుగు పరచడం ద్వారా ప్రజలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత వేగంగా , పార దర్శకంగా అందించాలనే విషయం పై చర్చించాం. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించాం. పన్నులు , ఆదాయ వనరుల పెంపు ద్వారా మున్సిపాలిటీ ఆర్థిక స్థితి బలపడేలా కృషి చేయాలని సూచించాం. ప్రజల సమస్యలను వినేందుకు వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , వార్డు సభ్యులు , కమిషనర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైతాబాద్‌లో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు

- అధికారుల మౌనంపై అనుమానాలు.













**షాబాద్, //మార్చి 26(ప్రజావాణి):**హైతాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా జరుగుతున్నాయనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.పంచాయతీ రాజ్ టౌన్ ప్లానింగ్ అధికారులు సాధారణంగా “నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం, అవసరమైతే నిర్మాణాలను కూల్చివేస్తాం” అని చెబుతుంటారు. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. కొందరు నిర్మాణదారులు అనుమతులు తీసుకున్నదానికంటే ఎక్కువగా సెల్లార్‌లు, అదనపు అంతస్తులు నిర్మిస్తున్నప్పటికీ, అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి ఆగిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఇటీవల ఒక నిర్మాణదారుడు గ్రామపంచాయతీ నుంచి జి౦2 అంతస్తుల అనుమతి పొందినప్పటికీ, అదే స్థలంలో సెల్లార్‌తో పాటు ఐదు నుంచి ఆరు అంతస్తుల భవనం నిర్మిస్తున్నట్లు అధికారుల పరిశీలనలో బయటపడింది. పై అంతస్తుల నిర్మాణానికి అవసరమైన హెచ్ఎండీఏ అనుమతులు లేకపోయినా పనులు కొనసాగుతున్నాయని తెలుస్తోంది.అక్రమ నిర్మాణాలు ఒక్కరోజులో జరగవు. రోజుల తరబడి పనులు కొనసాగుతున్నప్పటికీ, ప్రారంభ దశలోనే అడ్డుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించారని స్థానికులు అంటున్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా ఆ నిర్మాణాలపై తదుపరి చర్యలు లేకపోవడం విమర్శలకు కారణమవుతోంది. కొందరు అధికారులు ముడుపులకు లోనై అక్రమ నిర్మాణాలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.హైతాబాద్‌తో పాటు షాబాద్ మండలంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అనుమతులు లేకుండా, సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదకరంగా భవనాలు నిర్మిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. సాధారణ ప్రజలు చిన్న తప్పిదం చేసినా చర్యలు తీసుకునే అధికారులు, రాజకీయ నాయకులు లేదా ప్రభావశీలుల నిర్మాణాలపై మాత్రం నిశ్శబ్దంగా ఉంటున్నారని విమర్శిస్తున్నారు.ఈ పరిస్థితులపై జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ కళ్యాణ మహోత్సవంపై నివేదిక

**రాజన్న సిరిసిల్ల జిల్లా,** ఇల్లంతకుంట మండలానికి చెందిన పొత్తూరు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద శ్రీరామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, మాజీ సభ్యులు,మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో శ్రీరామచంద్ర స్వామి కళ్యాణాన్ని నిర్వహించి, దేవుని ఆశీస్సులు పొందారు.మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, హారతులు, భజనలు నిర్వహించబడగా, ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి గ్రామ పెద్దలు మరియు నిర్వాహకులు విశేష కృషి చేశారు.చివరగా, ఈ మహోత్సవంలో పాల్గొన్న అందరికీ శ్రీరామచంద్ర స్వామి చల్లని దీవెనలు కలగాలని భక్తులు ప్రార్థించారు.మొత్తానికి, ఈ శ్రీరామ కళ్యాణ మహోత్సవం గ్రామంలోని ఐక్యత, భక్తి భావాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది.

# భారతదేశ ప్రజల సమస్యలపై ఘాటైన సమస్యలు

- ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 27:**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై మరియు ఇంధన ధరల పెరుగుదలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల్లో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉండడం సాధారణ ప్రజలపై భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ప్రత్యేకంగా, క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 50--60 డాలర్ల మధ్య ఉన్న సమయంలో కూడా, పెట్రోల్ ధర లీటర్‌కు ?100 వరకు పెరగడం అన్యాయం అని విమర్శించారు. ఈ కాలంలో ప్రభుత్వం సుమారు ?25 నుండి ?30 లక్షల కోట్ల వరకు పన్నుల రూపంలో వసూలు చేసిందని, ఆ డబ్బు ఎక్కడ వినియోగించబడిందో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా, ఎల్పీజీ ఏల్ పి జి గ్యాస్ కొరతపై వస్తున్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. దేశంలో కేవలం ఒక నెలకు సరిపడే గ్యాస్ నిల్వలు మాత్రమే ఉన్నాయనే వార్తలు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని తెలిపారు.హైదరాబాద్ సహా తెలంగాణలో పెట్రోల్ బంక్‌ల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున చేరడం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయని వంశీ కృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలను పానిక్ మోడ్‌లోకి నెట్టే విధంగా పరిస్థితులు మారకూడదని, సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, ఇంధన ధరలను తగ్గించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ కోరారు.

# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్....


- చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్....



**మార్చి 27దుబ్బాక నియోజకవర్గం ప్రజావాణి**చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.చేగుంట మండల కేంద్రం లోని హనుమాన్ ఆలయంలో,శ్రీ సీతారామ కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొని సీతారాములను దర్శించుకున్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.పవిత్రమైన శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని భక్తి,ఆధ్యాత్మికతల సమ్మేళనమైన శ్రీ సీతారాములవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.ఈ సందర్భంగా చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పుణ్య సందర్భంలో ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందం,ఆయురారోగ్యం, ఐశ్వర్యాలతో వికసించాలని, సమాజంలో న్యాయం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత పటిష్టం కావాలని వారు ఆకాంక్షించారు.ఈ పవిత్రమైన శ్రీ రామ నవమి పర్వదినం ప్రతి ఇంట సంతోషాలు నింపి, ప్రతి హృదయంలో భక్తి, విశ్వాసాలను వెలిగించాలని కోరుకుంటూ మరొక్కసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు శ్రీ సీతారాము లను దర్శించుకున్న నాగేష్ గుప్తా,రవీందర్,శ్రీనివాస్,శంకర్, లింగమూర్తి, కృష్ణమూర్తి,రవి తదితరులు పాల్గొని శ్రీ సీతారాములవారిని దర్శించుకున్నారు.

# స్వర్ణగిరిలో వైభవంగా సీతరాముల కళ్యాణం...

- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దంపతులు.
- సీతారాముల కరుణా కటాక్షాలు భక్తులపై ఉంటాయి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 27**తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పవిత్ర వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థానం స్వర్ణగిరిలో శుక్రవారం రోజు శ్రీ రామ నవమి వేడుకలు అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి శ్రీ వారి వైభవోత్సవ మంటపంలో కొలువు దీర్చారు. ముందుగా పుణ్యాహవచనం చేసారు. అనంతరం రక్షాబంధనం యజ్ఞ ఉపవీత ధారణ చేసి గోత్ర ప్రవరలు పఠించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు సతిమణి విజయలక్ష్మిలు స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సర్పించడం జరిగింది.అనంతరం భక్తుల గోవింద నామ స్మరణల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి సవనాచార్యుల దివ్యకరంబులచే మాంగళ్య ధారణ గావించారు. రామ చంద్రుడికి సీత అమ్మవార్లకు తలంబ్రాలు పోసి మంగళ నీరాజనాలు సమర్పించారు. స్వామివారికి అత్యంత అప్రీతికరమైన వడపప్పు పానకంను విచ్చేసిన భక్తులకు విశేష అన్న ప్రసాదం అందచేశారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులు మా యొక్క జన్మ సార్థకం అయ్యిందని ఆనంద పరవశులయినారు.

## సీతారాములవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి -- మంజులత..



**మార్చి 27 దుబ్బాక నియోజకవర్గం ప్రజావాణి :**పవిత్రమైన శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని భక్తి, ఆధ్యాత్మికతల సమ్మేళనమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాములవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి -- మంజులత దంపతులు ఈ పుణ్య సందర్భంలో ప్రజలందరికీ హృదయపూర్వకంగా శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలతో వికసించాలని, సమాజంలో న్యాయం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత పటిష్టం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన శ్రీ రామ నవమి పర్వదినం ప్రతి ఇంట సంతోషాలు నింపి, ప్రతి హృదయంలో భక్తి, విశ్వాసాలను వెలిగించాలని కోరుకుంటూ మరొక్కసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుగ్గిళ్ల గ్రామంలో కొండచిలువ కలకలం



**బెజ్జంకి,మార్చి 27(ప్రజావాణి):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో కొండ చిలువ కలకలం రేపింది. గ్రామంలోని పాత చెక్ డ్యాం వద్ద సుమారు 5 అడుగులకు పైగా కొండచిలువ స్థానిక రైతుకు శుక్రవారం కనిపించింది. నిత్యం పంట పొలాలకు రైతులు వెళ్ళే దారిలో కొండచిలువ సంచారంతో స్థానిక రైతులు భయాందోనలకు గురవుతున్నారు. గతంలో కూడా గ్రామం లో సంచరించాయని గ్రామస్తుల వినికిడి, ఈ ఒక్క కొండచిలువ కాకుండా మరిన్ని కొండచిలువలు కుడా చెక్ డ్యాం ఆవరణలో ఉండే అవకాశం ఉందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెక్ డ్యాం పరిసర ప్రాంతంలో తనిఖీలు చేపట్టాలని స్థానిక రైతులు కోరారు.

## పోచవరం కాలనీ లో సీతారాముల కళ్యాణం మహోత్సవం





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి 27 :**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం పోచవరం కాలనీలో ఈరోజు అంగరంగంగా వైభవంగా సీతారాముల కళ్యాణం మహో త్సవం జరిగింది జరిపించిన వారు గాదే వెంకటరమణ దంపతులు గాదే నారాయణ దంపతులు గాదే శ్రీనివాసరావు దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించడం జరిగింది సీతారాముల కల్యాణానికి ముఖ్య అతిథులుగా కూనవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు మాజీ జెడ్పిటిసి ఎడవల్లి.కన్యకపరమేశ్వరి పాల్గొన్నారు కళ్యాణ అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొనడం జరిగింది

## ఆస్తి పన్ను బకాయిలను సకాలంలో చెల్లించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్





**రాయికల్:మార్చి 27 (ప్రజావాణి):**ఆస్తి పన్ను బకాయిలను సకాలంలో చెల్లించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ఆస్తి పన్ను బకాయిలు మార్చి 31 లోపు పూర్తిగా వసూలు చేయాలని మున్సిపల్ కమీషనర్, వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించి, వసూళ్లను ఈనెల మార్చి 31వ తేదీ లోపు మరింత వేగవంతం చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత పన్ను బకాయిలు ఉన్న యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి, మార్చి 31లోపు వసూలు చేయాలని ఆదేశించారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు ఇవ్వాలని అయినా పన్నులు చెల్లించనట్లయితే నల్లా కనెక్షన్ తొలగించాలని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ,మౌళిక సదుపాయాలు,పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో మున్సిపల్ ఆస్తి పన్నులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అందువల్ల పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి జాతరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం



**బెజ్జంకి,మార్చి27(ప్రజావాణి ):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వార్షిక జాతర మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. శుక్రవారం ఆలయ దేవస్థాన చైర్మన్ జెల్ల ప్రభాకర్, కమిటీ సభ్యులు కలిసి మంత్రిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మార్చి 25 నుండి ఏప్రిల్ 9 వరకు జరగనున్న బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి జాతరకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రావుల నరసయ్య, నారాయణరెడ్డి, గుబిరే చంద్రం,జనగాం రమేష్, ఐలేని నారాయణరెడ్డి,డి.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) రామగిరి మార్చి 27** నల్గొండలోని రామగిరిశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి వచ్చే సంవత్సరం శ్రీరామనవమి నాటికి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు శ్రీరామనవమిని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ పట్టణంలోని రామగిరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగిరి దేవాలయానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివస్తారని చెప్పారు దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వైకుంఠ దర్శనం ఉత్తర ద్వార దర్శనం వంటి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు దర్శన మార్గాల విస్తరణ కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటికే చర్చలు జరుపుతున్నామని నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు రామగిరి రామాలయానికి గొప్ప చరిత్ర ఉందని గుర్తుచేస్తూ భక్తులకు



మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు అలాగే దేవాలయ భూములకు ఇబ్బంది కాకుండా నేషనల్ హైవే మార్గాన్ని బైపాస్ ద్వారా మళ్లించామని పేర్కొన్నారు నల్గొండ పట్టణ ప్రజలు శ్రీరాముని కృపతో సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ



మంత్రి సహకారంతో రామగిరి రామాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉత్తర ద్వార దర్శనానికి కృషి చేస్తానని చెప్పారు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి కార్పొరేటర్లు భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

- మండలంలోని అన్నిగ్రామాలలో కన్నుల పండుగగా వివాహం
- హాజరైన ఎమ్మెల్యే కాలే యాదయ్య,జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి
- మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్//, మార్చి27( ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని సీతారాం పూర్ గ్రామంలోని శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామెన జ్యోతి భీం భరత్, మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి,విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు.,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సీతారాముల కళ్యాణం దగ్గరి నుంచి చూడడం జన్మజన్మల పుణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు వేద మంత్రాలను సామాన్య ప్రజలకు సైతం అర్థం అయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాస శర్మ, గ్రామ సర్పంచ్





పావని చెన్నయ్య,షాబాద్ సర్పంచ్ అశోక్, ఏ బ్లాక్ లేబర్ సెల్ అధ్యక్షులు ముక్కు రవి కుమార్, బుగ్గ రాములు,కటిక సందీప్,





చించేటి రవి,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి...

- కళ్యాణం... కమనీయం.. రమణీయం..
- గోపిరెడ్డి నగర్ లో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం..
- శ్రీ సీతారాముల కళ్యాణం దర్శన భాగ్యం కల్పించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు.
- అభినందనీయులు... మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు..

**కోదాడ, మార్చి 27/ ప్రజావాణి :**శ్రీ సీతారాముల ఆశీస్సులతో కోదాడ పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవంలో వారి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో



సమాజంలో శాంతి సామరస్యాలు పెంపొందుతాయన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి ధన్యులం అయ్యాం అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ దర్శన భాగ్యం కల్పించిన గోపి రెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. పట్టణ ప్రజలకు శ్రీ సీతారాముల కళ్యాణం



మహోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, 6వ కౌన్సిలర్ నాగేంద్రమ్మ 14వ వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు 19 వ వార్డు కౌన్సిలర్ కొల్ల కోటి రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ గుండపు నేని పద్మ,గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

## రమణీయం... కమనీయం... రాములోరి కళ్యాణం

**రాయికల్:మార్చి27(ప్రజావాణి) ద:**ముత్యాల పందిళ్ళు...మంగళ వాయిద్యాలు..వధూవరుల ఎదుర్కోల్లు...ముత్యాల తలంబ్రాలు... పట్టు వస్త్రాలు,పుస్తెలు,మట్టెలు సమర్పించి...వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రఘువంశ రామయ్య...సుగుణాల సీతమ్మ కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరుపుకున్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని నాగారంవాడ ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు మండలంలోని అయోధ్య,తాట్లవాయి, బోర్న పెల్లి,ఇటిక్యాల,భూపతిపూర్, రామాజీపేట, ఆలూరు, వీరాపూర్, మైతాపూర్, చింతలూరు, అల్లీపూర్,సింగరావుపేట, కిష్టంపేట,దావన్ పెల్లి గ్రామాలలోని రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అశేష జనావళి,వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సీతారాముల ఉత్సవ మూర్తులను గ్రామాల పురవీధుల్లో హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అల్లీపూర్ కచిరివాడ హనుమాన్ దేవాలయం,అయోధ్య శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామివారికి తహశీల్దార్ నాగార్జున దంపతులు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్రాలు,పుస్తెలు, మట్టెలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు .ఆలయ పురోహితు లు వేద పండితుల సారధ్యంలో శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులను సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకించి పూలమాలలతో అలంకరించి కళ్యాణ మండపాలకు తీసుకువచ్చారు. సీతారాములు మండపాలకు చేరుకోవడంతో భక్తులు దర్శించుకుని పారవశ్యంతో తరించారు. శ్రీరామ జయ రామ జయజయ రామ...... అని భక్తుల హర్షధ్వానాల నడుమ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాద్యాలు మార్మోగుతుండగా అభిజిత్ ముహూర్తమున సీతారాముల శిరస్సులపై జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని ఉంచి జనక



మహారాజు, దశరథ మహారాజు చేయించిన మాంగళ్య సూత్రాలతో పాటు భక్త రామదాసు చేయించిన మరోక మాంగళ్య సూత్రం కలిపి మూడు సూత్రాలతో మాంగళ్యధారణ చేశారు. మాంగళ్యధారణ జరుగుతున్న సమయంలో శ్రీరామ జయ రామ జయ జయ రామ..... అంటూ భక్తులు ఉచ్చరిస్తుంటే ఆలయ ప్రాంగణమంతా రామనామ జపంతో మారుమ్రోగింది. సీతారాములను వధూవరులుగా చూసిన భక్తులు ఆనంద పారవశ్యంతో తరించారు. అయోధ్య, రాయికల్ పట్టణంలోని హనుమాన్ ఆలయంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఉత్సవమూర్తుల పల్లకిని భుజాలపై మోసి ఊరేగింపుగా



పుగా తరించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయాల్లో జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తులు వీక్షించారు. పలు గ్రామాల్లో హనుమాన్ దీక్షాపరుల నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సుధీర్ రావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు మ్యాకల రమేష్,గోపి రాజరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,ఎద్దండి భూమరెడ్డి, కొయ్యడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,భూమాగౌడ్,కోల రవి,వాసం దిలీప్, ఆనందం, గోపాల్, కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,రాజేష్, అశోక్,రాజీవ్,జక్కుల రవి,రవి,కట్ల నర్సయ్య,ఆయా గ్రామాల సర్పంచులు,నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజావాణి
ప్రజావాణి
తెలుగు డైలీ
శనివారం, మార్చి 28, 2026



# శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ దంపతులు...

- పంటలు సమృద్ధిగా పండి..నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 27:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సతిమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ ఆయిలయ్య మాట్లాడుతూ సీతారాముల కరుణాకటాక్షాలతో రాష్ట్రంలో నియోజకవర్గంలో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు తన స్వహస్తాలతో అన్న ప్రసాద వితరణ చేశారు. యాదగిరి గుట్ట మండలం సైదాపూర్,మైలార్ గూడెం , వంగపల్లి , యాదగిరిగుట్ట పట్టణ 5వ వార్డు , 6వ వార్డు , శ్రీరామ్ నగర్ లలో అలాగే తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం , రాముల గుట్ట పైన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని వడి బియ్యంను సమర్పించుకున్నీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలు ఆలయాల చైర్మన్లు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 50 వేల ఉద్యోగాలు కేసీఆర్ ఇచ్చినవే

- అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్న కాంగ్రెస్ సర్కారు..
- తామిచ్చింది 16,978 ఉద్యోగాలేనని వెల్లడి.
- ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై బీఆర్ఎస్ లేవనెత్తిన ప్రశ్నలతో బట్టబయలైన నిజాలు.
- జాబ్ క్యాలెండర్‌తో మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ.
- ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్.




**ముస్తాబాద్ /ప్రజావాణి :**ఉద్యోగాలు ఇవ్వకపోగా, కేసీఆర్ హయాం లో ఇచ్చినవి తామిచ్చామని కాంగ్రెస్ దుష్ప్రచారం చేసే విషయాన్నీ తీవ్రంగా బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ తీవ్రంగా ఖండించారు. అబద్ధపు ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరుపై ముస్తాబాద్ మండల కేంద్రంలో మెంగని మనోహర్ మీడియా సమావేశంఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ....అసలు కాంగ్రెస్ పార్టీ నోటిఫికేషన్ విడుదల చేస్తే అశోక్ నగర్ లో దిల్ షుక్ నగర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నోటిఫికేషన్ల కోసం విద్యార్థి లోకం ఎందుకు ధర్నాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ ఇచ్చినటువంటి నోటిఫికేషన్ అయితే అసెంబ్లీ సాక్షిగా సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. మొదటి ఏడాదే జాబ్ క్యాలెండర్ తో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని నిరుద్యోగ యువతను విద్యార్థి లోకాన్ని మోసం చేసినటువంటి చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఏది ఏమైనా నిరుద్యోగ యువత కోసం విద్యార్థి లోకం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు నిరంతరం ప్రజల మధ్య ప్రజల కోసం కొట్లాడుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేసీఆర్ పాలన కోసం యావత్ తెలంగాణ ప్రజానీకం వేయికళ్లతో ఎదురుచూస్తుందని పేర్కొన్నారు.

# ఆదివాసీ వ్యక్తి పై అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే అశోక్ పై ఆగ్రహించిన గిరిజన శక్తి సంక్షేమ సంఘం





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం తెలుగు దేశము ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆదివాసీ వ్యక్తి పై అసభ్య పదజాలంతో దూసించడముపై గిరిజన శక్తి సంక్షేమ సంఘం, రైతు కూలీ సంఘం ఆగ్రహము వ్యక్తము చేశారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.బెంతుఒరియాలను గిరిజన జాబితాలోకి చేర్చ వద్దని తాము నష్ట పోతామని ఎమ్మెల్యే ను ఆదివాసి యువకుడు అభ్యర్థించారని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహము వ్యక్తము చేస్తూ పరుష పదజాలం వాడటం పై ఇక్కడ ఆదివాసీలు అభ్యంతరము తెలిపారు.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీకాకుళం జిల్లాలో బెంతూ ఒరియా సమస్యలపై ఇటీవల స్పీకర్ కు ఇచ్చాపురం నియోజక వర్గం శాసన సభ్యులు బెందాళం అశోక్ బెంతూ ఒరియా లను గిరిజన జాబితాలో చేర్చాలని వినతి పత్రాన్ని సమర్పించారు.దీని విషయమై ఖండిస్తూ గిరిజన సంఘాలు,రైతు కూలీ సంఘాలు ఏకమై నిరసనలు చేశాయి.ఎమ్మెల్యే కార్యాలయంలో బెంతూ ఒరియాలు గిరిజన జాబితాలో చేర్చరాదని ఓ ఆదివాసీ యువకుడు ఎమ్మెల్యే కు అడగడముతో దీంతో ఎమ్మెల్యే కు ఆగ్రహము వ్యక్తము చేశారు.. ఈ మేరకు వారిద్దరూ మధ్య వాగ్వాదం జరిగింది. యువకుడిపై ఎమ్మెల్యే ఆగ్రహిస్తు ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు.,గిరిజనులపై ఆఫ్ మైండ్,బ్లాస్టర్ లు ఆదివాసుల పై పురుష పదజలాలు వాడారని తెలిపారు .గిరిజనులు దద్దమ్మలు అని కించపరుస్తూ ,భూతులతో తిట్టడం సరి కాదనీ గిరిజన శక్తి సంక్షేమ సంఘం మండి పడింది. గిరిజనులు క్షమాపణ చెప్పాలి లేదంటే గిరిజన సంఘాలు,రైతు కూలీ సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామనీ హెచ్చరించారు , అనుచిత వాక్యాలను ఖండిస్తూ క్షమాపణలు చెప్పాలని గిరిజన శక్తి సంక్షేమ సంఘం,రైతు కూలీ సంఘం డిమాండు చేస్తున్నాము. శ్రీకాకుళంలో జరిగిన గిరిజన ర్యాలీ గుర్తు చేసుకొంటే మంచిది లేకుంటే మా జాతి కోసం దేనికైనా మాకు సిద్ధమే అని హెచ్చరిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో రైతూ కూలీ సంఘం రాష్ట్ర నేత కోనేరు రమేష్, గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నరసింహారావు,కార్యదర్శి హరికృష్ణ ,ఉపాధ్యక్షులు శాంతరావు , బాలకృష్ణ, మాజీ సర్పంచ్ జగ్గారావు,పాపారావు , సర్పంచ్ సుధాకర్,తులసీరావు , గోపాల్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ రావు ప్రకటన విడుదల చేసిన వారిలో ఉన్నారు ...

# ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో రాపోలు కల్లాపూర్ 1197ఎకరాల భూ సేకరణ వెంటనే ఆపాలి..

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్




**ప్రజా వాణి వికారాబాద్ జిల్లా,పరిగి,మార్చి27:**మండలం రాపోల్, కాలాపూర్ గ్రామాలలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో ప్రభుత్వం చేపడుతున్న 1197 ఎకరాల భూ సేకరణను తీవ్రంగా ఖండిస్తూ నాము.రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేయడం జరుగు తుంది.కాంగ్రెస్ ప్రభుత్వము అభివృద్ధి పేరుతో తెలంగాణలో చేపడుతున్న బలవంతపు మరియు మోసపూరిత భూ సేకరణను వికారాబాద్ జిల్లా ప్రజలు పరిగిప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరిసున్నము'ఇండస్ట్రియల్ కారిడార్ కోసం బీడు భూములను తీసుకోవాల్సిందిపోయి,మూడు పంటలు పండించే పచ్చని పొలాలను సేకరించడం రైతులకు తీవ్ర అన్యాయం'అని వారు పేర్కొన్నారు.గతంలో రైతు వ్యతిరేక విధానాలు అవలంబించిన ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి ప్రస్తుత ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని,అయితే అదే విధానాలను ఈ ప్రభుత్వం కొనసాగిస్తే రైతులు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.రాపోల్, కాల్లాపూర్ గ్రామాలలోని పేద రైతుల 1197 ఎకరాల వ్యవసాయ భూములను రైతులకు సరైన సమాచారం ఇవ్వకుండా,వారి అభిప్రాయం తెలుసుకోకుండా ఏకపక్షంగా సేకరించడం పూర్తిగా అన్యాయమని విమర్శించారు.గతంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచగా,ప్రస్తుతం అదే కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతుల భూములను లాక్కోవడం విచారకరమని అన్నారు.2013 ప్రకారం రైతుల అభిప్రాయం తీసుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం చట్టానికి విరుద్ధమని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి రాపోల్,కాల్లాపూర్ గ్రామాలలో భూ సేకరణను వెంటనే నిలిపివేయాలని,లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐమ్ వికారాబాద్ జిల్లా కమిటీ గా ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ సతీష్ లు పాల్గొన్నారు.

# డోకూర్--జీనుగురాల గ్రామాల్లో భక్తి వైభవం

- ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం...





**దేవరకద్ర:** దేవరకద్ర మండల పరిధిలోని డోకూర్, జీనుగురాల గ్రామాల్లో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. ప్రధాన ఆలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంటూ కనులపండువగా సాగింది. రెండు గ్రామాలు పండుగ వాతావరణంలో మునిగిపోయి భక్తి, ఆనందం కలగలిపిన దృశ్యాలను ఆవిష్కరించాయి. డోకూర్ గ్రామంలో జరిగిన కళ్యాణోత్సవంలో గ్రామ సర్పంచ్ మాలేల శ్రీనివాస్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, జీనుగురాల గ్రామంలో సర్పంచ్ కుమ్మరి నాగమ్మ--సాయిలు దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాలు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణం ఘనంగా జరిగింది. గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని మంగళహారతులు పట్టడం, భక్తి గీతాలతో వేడుకలను మరింత ఆధ్యాత్మికంగా మలిచింది. కార్యక్రమంలో మహిళలు, యువత, పెద్దలు, చిన్నారులు సైతం పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం...

- శాసన సభ్యుడు విజయరామణారావు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 27**పెద్దపల్లి పట్టణంలోని శాస్త్రినగర్, శాంతి నగర్, శ్రీరామ్ నగర్, రంగంపల్లి శ్రీ.రామ నవమి మహోత్సవని పురస్కరించుకొని శుక్రవారం రోజున పలు రామాలయాల్లో శ్రీ.సీతారాముల కల్యాణాన్ని వీక్షించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణా రావు ముందుగా అర్చకులు గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు... తదుపరి ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు..ఈ ఈ కార్యక్రమంలో మునిసిపల్ చెర్మన్ నుగుల్లా మల్లయ్య,మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# రాములోరి కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే

- పుట్ట మధూకర్- శైలజ దంపతులు.



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 27**శ్రీరామనవమి సందర్భంగా మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని శ్రీ కోదండ రామాలయం లో సీతారాముల కళ్యాణం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులకు నిర్వాహకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు సంప్రదాయ పద్ధతిల్లో జరిగిపిన శ్రీ సీతారాముల కళ్యాణ తంతును వారు తిలకించారు.

# అంగరంగ వైభవంగా రాములవారి కళ్యాణం

- శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి
- శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు



**మేడిపల్లి మార్చి 27(మన ప్రజావాణి)** శ్రీరామ రామ రామేతిరమే రామే మనోరమే... సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే అంటూ ఆలయాలు ప్రతిధ్వనించాయి. శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వాడవాడల అంగరంగ వైభవంగా జరిగాయి.వెస్ట్ భీమ్ రెడ్డి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం,మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం తదితర కాలనీలలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కురువగేరిలో భక్తి వైభవం.. ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం..





**దేవరకద్ర :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకద్ర మండలం కురువగేరి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. "శ్రీరామ" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగిన సౌకర్యాలు కల్పించారు. కురువగేరిలో నిర్వహించిన ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ భక్తి పరవశాన్ని కలిగించింది.

# సావర్ గావ్ లో హోరా హోరీగా కుస్తీ పోటీలు...

- గ్రామ పెద్దలు అశోక్ పటేల్ సమక్షంలో



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి మార్చ్ 27:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని సావర్గావ్ గ్రామంలో శ్రీ రామనవమి పండుగ సందర్భంగా ప్రతి ఏటా కుస్తీ పోటీలను నిర్వహిస్తామని అన్నారు... ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అశోక్ పటేల్ మాట్లాడుతూ.... శ్రీ రామ నావమి పండుగ సందర్భంగా కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నామనిట100ఊ వంద రూపాయల నుండి చివరి కుస్తీ 2500 రూపాయలు నిర్వహిస్తామని అన్నారు..అలాగే కుస్తీ పోటీలో మల్ల యోధులు కర్ణాటక,మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులో ఉన్న మల్ల యోధులు తరలివచ్చారని అన్నారు.. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని అన్నారు.. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. సర్పంచ్ కపిల్, ఉప సర్పంచ్ సుధాకర్ చవాన్, మాజీ సర్పంచ్ కిషాన్ పవర్, బాలాజీ పటేల్,తదితరులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా గుగ్గిళ్లలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**బెజ్జంకి, మార్చి 27 (ప్రజావాణి):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయ ఆవరణలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకల నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలతో అందంగా అలంకరించారు. ఈ మహోత్సవానికి ఎంపీడీవో శ్రీనివాస్ రూ. 10,000లు విరాళంగా అందజేశారు. అలాగే గ్రీన్ వెస్ బయో ఎనర్జీ యాజమాన్యం రాజీవ్ చేట, రామ్ రెడ్డి రూ 15,116 రూపాయల ఆర్థిక సహాయం, పలువురు గ్రామ ప్రజలు తమకు తోచిన ఆర్థిక అందించారు. అన్నదాన కార్యక్రమం కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పలువురు సమిష్టిగా బియ్యం బస్తాలు,వార్డు సభ్యులు కూరగాయలు, మరికొందరు నిత్యవసర వస్తువులు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య,ఉపసర్పంచ్ దుగ్యానీ లావణ్య, వార్డు సభ్యులు కొంకటి సంపత్, పంతంగి వెంకటేష్,దుశెట్టి రాజిరెడ్డి, పోతూ భూలక్ష్మి, కొంకటి కుమార్,కొంకటి సురేష్,గుగ్గిళ్ల లావణ్య,ర్యాకం అనిత,,సీత రేణుక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**చిలుకూరు మార్చి 27(ప్రజావాణి)** చిలుకూరు మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా చిలుకూరు మండల కేంద్ర కోదాడ- హుజూర్నగర్ రహదారిపై స్థానిక ప్రజలకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమం నందు కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రోడ్డు ప్రమాదాలు నివారించటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వాహనాలపై వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కవద్దని ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. రహదారులపై పెద్ద వాహన డ్రైవర్లు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని రోడ్డుపై పరిస్థితులను అంచనా వేయాలని చుట్టూ గమనిస్తూ ఉండాలని కోరారు. ప్రజలకు,వాహనదారులకు అసౌకర్యం కలిగించకుండా నిదానంగా వాహనాలు నడపాలని తెలిపారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని దీనివల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతారని,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల అవగాహన లేక వాహనాలు వేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని క్షతగాత్రులు అవుతున్నారని మృత్యువాత పడుతున్నారని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కార్లు ఇతర పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు బారి నుండి రక్షణ పొందవచ్చు అని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ హనుమాన్ నాయక్ పోలీస్ సిబ్బంది స్థానిక పౌరులు పాల్గొన్నారు.

# రామదుర్గం కొండపై భక్తుల కోలాహలం: ఎస్.ఐ. కె.షరీఫ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు




**ప్రజావాణి ప్రతినిధిదేవీపట్నం** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామదుర్గం కొండపై భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎస్.ఐ. కె. షరీఫ్ తన సిబ్బందితో కలిసి పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎస్.ఐ. కె.షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్లను క్రమబద్ధీకరించారు. అసౌకర్యాలు ఎండ తీవ్రత దృష్ట్యా మరియు భక్తుల రద్దీ వల్ల ఇబ్బందులు కలగకుండా ఎస్.ఐ. స్వయంగా పర్యవేక్షించి తగిన సూచనలు చేశారు. ప్రశాంతంగా దర్శనాలు: పోలీసుల సమన్వయంతో భక్తులందరూ క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకున్నారు. రక్షణ చర్యలలో భాగంగా కొండపై కీలక ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని మోహరించారు. ?"భక్తుల భద్రతే మా ప్రధమ కర్తవ్యం. రామదుర్గం కొండపై వేడుకలు ప్రశాంతంగా జరిగేలా మా సిబ్బంది నిరంతరం శ్రమించారని ఎస్ఐ కె. షరీఫ్, ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వరాల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా మార్చి 27:** మదనపల్లి పట్టణం లోని వరాల ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమం లో పులి నరేంద్ర, జర్మన్ రాజు, భగవాన్ జి, సాయి స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు బండి అమర, మంగళ ప్రభాకర్, జెసి రెడ్డప్ప, ప్రభు గౌడ్, పసుపులేటి శీన, ఉమేష్, ప్రకాష్ నాయుడు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. బీజేపీ నాయకులు శ్రీకాంత్, రమేష్, భాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు వైభవంగా సాగగా, ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ కనిపించింది. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# రామనామ స్మరణతో మారుమ్రోగిన ఇల్లందకుంట అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుక

- స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు
- శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దంపతులతో కలిసి ఈ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట మార్చి 27 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలం తర్వాత కరీంనగర్ జిల్లాలోనీ అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ త్రేతా యుగంలో శ్రీరాములవారు వారి తండ్రి ఆదేశానుసారం అరణ్యవాస సమయంలో అలసిపోయిన సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడు ఇల్లంద వృక్షం కింద సేద తీరుతున్న సమయన వారి తండ్రి దశరథమహారాజ్ మరణ వార్త తెలిసిందట వారి తండ్రికి ఇక్కడ ఉన్నటువంటి ఇల్లంద పలుకులతో శ్రాద్ధ కర్మలు నిర్వహించారట అని పురాణాలు చెబుతున్నాయి అలాంటి పుణ్యక్షేత్రం శ్రీ ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవాలయం ఆ స్వామివారి కృపా కటాక్షలతో పరిసర ప్రాంత ప్రజలు పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని తెలిపారు

# కళ్యాణం.... కమనీయం

- పీర్జాదిగూడలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...
- స్వామివారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





**మేడిపల్లి మార్చి 27( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మేడిపల్లిలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా భక్తజనం మురిసిపోయారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం మేడిపల్లి,పీర్జాదిగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి కాలనీలో భక్తి వాతావరణం నెలకొని, జై శ్రీరాం నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ నవమి పండుగ మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక,ప్రజలందరూ ఐక్యంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,యూత్ అధ్యక్షులు ప్రభు,జావీద్ ఖాన్,యాసారం శ్రీనివాస్, ఆకుల మధుకర్,యాస రాజు,పింగళి జోగి రెడ్డి, కిరణ్ నాయక్,అమర్ పటేల్,బాలరాజు,వారికల శ్రీనివాస్,సురేష్,శంకర్ రెడ్డి, దేవాలయం చైర్మన్ కావడపు రాంరెడ్డి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియంలో అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు







**జమ్మికుంట మార్చి 27( ప్రజావాణి):** జమ్మికుంటమున్సిపల్. పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంటలో 53వ వార్షికోత్సవ వేడుక ఎంతో వైభవంగా జరిగింది. వేడుకలో కోలాటం, చెక్కభజన యోగచాప్, పిరమిడ్స్ డంబుల్స్, ఆసనాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయిఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్ ఇంతటి చక్కటి కార్యక్రమం లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకం, ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని చిన్నపిల్లలతో పాఠశాల యాజమాన్యం ఎంతో చక్కగా రూపొందించింది అన్నారు పిల్లల తల్లిదండ్రులు కూడా కార్యక్రమాన్ని ఎంతో ఆనందదాయకంగా తిలకించారు అని అన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ పాల్గొన్నారు. ప్రధానవక్తగా అన్నదానం సుబ్రహ్మణ్యం శ్రీ సరస్వతీ విద్యాపీఠ ప్రాంత పాలక మండలి సభ్యులు పాల్గొని మార్గదర్శనం చేశారు. శ్రీ సరస్వతీ శిశు మందిలో చదువుతో పాటుగా సంస్కారము భారతీయ విలువలను నేర్పించడం జరుగుతుంది. భారతీయ విలువలను చిన్నారులకు నేర్పించవలసినటువంటి ఆవశ్యకత ఎంత ఉందో తెలిపారు అదే పాఠశాలలో నేర్పించినటువంటి సంస్కారాలను ఇంటిదగ్గర పేరెంట్స్ కూడా వాటిని అనుసరించే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి తేల్ల రాజమౌళి ఆవాల రాజిరెడ్డి ఆకుల రాజేందర్ పాకాల రవీందర్ రెడ్డి దాసరి రవీందర్ బుర్ర శివయ్య దొంతుల రాజకుమార్ గర్రెపలి నిరూపారాణి కేతిపెల్లి మాధవరెడ్డి శ్రీ శీల జయప్రకాశ్ శ్రీమన్నారాయణ పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ అచార్యులువిద్యార్థిని విద్యార్థులు సుమారు అరువందల మంది తల్లితండ్రులు పాల్గొన్నారు

# జిల్లాలో గ్యాస్ సిలిండర్ల పై ఎలాంటి అపోహలు వద్దు.

- ప్రజల అవసరాలకు అనుగుణంగా నిలువలు ఉన్నాయి
- అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలి.
- కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి** జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు. తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# పలాస లో బడి బస్సులు ఎంత భద్రం!?

- వాహనాలకు ఫిట్ నెస్ అనుమతి ఉందా?
- డ్రైవర్లను నియామకాల్లో నిబంధనలు పాటించడం లేదు.
- ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేస్తున్నారా ?
- అధికారులు బస్సుల భద్రము పై వివరాలు తెలపాలంటున్న సంఘాలు
- తరచు ప్రమాదాలు జరుగుతున్న ముందుస్తు జాగ్రత్తలు తీసుకోరా?










**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస డివిజన్ లో విద్యార్థులు కోసము ప్రైవేటు బస్సులు భద్రత కోసం అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి. ఓల్డ్ బస్సులకు రంగులు వేసి, ఫీట్ నెస్ అనుమతులు పొందారని. ఇక్కడ విమర్శలు ఉన్నాయి. ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఆయా పాఠశాలల బస్సుల్లో బళ్లకు వెళు తున్నారు. తమ పిల్లలను తీసుకువెళుతున్న ఆ బస్సులు కండిషన్‌పై తల్లిదండ్రుల్లో ఒకింత ఆందోళన ఉంది. బస్సుల్లో 25 నుంచి 40 వరకు సీటింగ్ సామర్థ్యం ఉండగా 40 నుంచి 60 మంది విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే పెద్ద మొత్తంలో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు ఆటోలలోనూ పంపిస్తున్నారు. వాటిల్లో కూడా డ్రైవర్లు పరిమితికి మించి 10 నుంచి 15 మంది విద్యార్థులను తీసుకువెళుతున్నారు. ఆటో ముందు భాగంలో, రెండు వైపులా పదుల సంఖ్యలో స్కూలు బ్యాగులను వేలాడదీసి తీసుకువెళు తున్నారు.అయినా ఆర్టీఏ అధికారులు ఎలాంటి చర్యలు తీసు కోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా పెద్ద పేరున్న పలాస పట్టణము లో బడి బస్సులు భద్రత పై అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి. నిజానికి బస్సులు భద్రత పై సంబంధిత అధికారులు నిజాలను వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..కాలం చెల్లిన వాహనాలే ఎక్కువగా ఉన్నాయని కొందరు డ్రైవర్లు అభిప్రాయాలని వ్యక్తము చేస్తున్నారు. విద్యార్థుల ను.తీసుకువెళుతున్న ఆ బస్సులు కండిషన్‌పై తల్లిదండ్రుల్లో ఒకింత ఆందోళన ఉంది. బస్సుల్లో 25 నుంచి 40 వరకు సీటింగ్ సామర్థ్యం ఉండగా 40 నుంచి 60 మంది విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే పెద్ద మొత్తంలో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు భద్రత పై ఆందోళన వ్యక్తం చూస్తున్నారు . పలాస బడి బస్సులు భద్రత పై అధికారులు తెలియ జేయాలని ఇక్కడ పలుసంఘాలు కోరుతున్నాయి.

# మండలం లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహణ



**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 27**మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రతి గ్రామంలోనూ సీతారాముల ఆలయాలు భక్తులతో కిటకిట లాడగా, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు వైభవంగా జరిగాయి.గడ్డం వారి పల్లిలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం భక్తులకు కన్నుల పండుగలా నిలిచింది. పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అలాగే అగ్రహారం ప్రాంతానికి చెందిన ఆనందాచార్యుల ఆధ్వర్యంలో బిల్లేరు గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించడంతో పాటు రాత్రివేళ వీధి నాటకాలు, హరికథలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఇక చౌడేపల్లి పట్టణంలోని హరిమందిరంలో ఆర్యవైశ్యుల సమాజం ఆధ్వర్యంలో సీతారాములకు వివిధ రకాల అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు.శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని ప్రతి వాడ, ప్రతి గ్రామంలో శ్రీ లక్ష్మణుడు, సీతమ్మవారు, హనుమంతుడితో సమేతంగా శ్రీరామచంద్రుడికి విశేష పూజలు నిర్వహించడంతో భక్తి వాతావరణం నెలకొంది. మొత్తం మండలం అంతటా ఉత్సవాల సందడి కనిపించగా, భక్తులు ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు.

# రామదుర్గం కొండపై కనులపండువగా సీతారాముల కళ్యాణం

- భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన భక్తజనం
- రాజకీయ ప్రముఖుల సందడి





**ప్రజావాణి ప్రతినిధి దేవీపట్నం:**దేవీపట్నం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామదుర్గం కొండ శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పచ్చని ప్రకృతి ఒడిలో వెలసిన ఈ ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే సంప్రదాయం ప్రకారం, ఈ ఏడాది కూడా సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

క్లిష్టమైన మార్గంలోనూ తగ్గని భక్తి

సుమారు మూడు కిలోమీటర్ల మేర అత్యంత క్లిష్టమైన కొండ మార్గం ఉన్నప్పటికీ, భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. అడవి మార్గంలో కాలినడకన ప్రయాణించి, వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కొండపై జరిగిన కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి, అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు.

తరలివచ్చిన ప్రముఖులు

ఈ వేడుకల్లో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిలో:

బత్తుల బలరామకృష్ణ (ఎమ్మెల్యే)
సోము వీర్రాజు (బీజేపీ ఎమ్మెల్సీ)
బొట్టు వెంకటరమణ చౌదరి (రాజమండ్రి పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు)
మట్ల మంగరాజు (గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్)

వీరికి కూటమి నాయకులు మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, ఆలయ విశిష్టతను వివరించారు.

ఈ కార్యక్రమంలో రేలంగి రాంబాబు, కుటుంబ రెడ్డి, సూరి వెంకటేశ్వరరావు యాంద్రా ఆంజనేయులు, జొన్నల రాంబాబు తో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏపీ ఆర్ చౌదరి, మట్ట మంగరాజు కోరిక మేరకు డాక్టర్ రవి వర్మ 20వేల మందికి భోజన వసతులు కల్పించారు అదేవిధంగా స్వామి వారి దగ్గరికి వెళ్లడానికి రోడ్డు మార్గాన్ని మెరుగుపరిచారు మరియు శివాజీ పితాని వారు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# వైష్ణవి దేవి ఆలయంలో నవమి పూజలు ఘనంగా నిర్వహణ



**మన ప్రజావాణి చౌడేపల్లి మర్చి 27**చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వసంత నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు అయిన శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయం వేళ అమ్మవారికి, అభయ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం రంగురంగుల పుష్పాలతో దేవతలను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ సందర్భంగా చౌడేపల్లి, పుంగనూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి సన్నిధిలో సౌందర్యలహరి, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించగా, ఆంజనేయ స్వామికి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.అనంతరం ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా కవ్వంపెల్లి సతీష్‌కు సన్మానం



**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం: తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పెద్దపల్లి జిల్లా సభ్యుడిగా నియమితులైన దళితరత్న కవ్వంపెల్లి సతీష్‌కు రామగుండం గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు.సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ గురుకుల కళాశాల అభివృద్ధికి సతీష్ చేసిన సేవలు అభినందనీయమని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేశారని తెలిపారు.సతీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, ఎస్సీ--ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉషారాణి, వైస్ చైర్మన్ మాధవి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి అంజలి, నాయకులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం సీతారాముల కళ్యాణం

- రామనామస్మరణతోమారుమ్రోగిన ఇల్లందకుంట
- అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుక.
- ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- స్వామివారికిపట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా,సిపి గౌస్ ఆలం
- పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం
- ప్రతి ఏటా భక్తులకు అన్నదానం చేస్తున్న జమ్మికుంట రైస్,కాటన్ మిల్లర్లను అభినందించిన మంత్రి పొన్నం,ఇంచార్జి ప్రణవ్








**జమ్మికుంట మార్చి 27 (ప్రజావాణి):**అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆ రాముడి దయవల్ల ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుకుంటున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా,సిపి గౌస్ ఆలం,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో కలిసి పాల్గొని అందజేశారు.అంతకు ముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికారు.కళ్యాణం ఆద్యంతం రామనామ స్మరణతో కమనీయంగా జరిగింది.అనంతరం ఆలయ ఆవరణలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని కళ్యాణానికి వచ్చే భక్తులు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు జమ్మికుంట రైస్,కాటన్ మిల్లర్లు ప్రతి సంవత్సరం ఉచిత అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల మిల్లర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,ఇల్లందుకుంట ఆలయ చైర్మెన్ ఇంగిలి రామారావు,డైరెక్టర్లు,హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జమ్మికుంట కౌన్సిలర్లు,జమ్మికుంట, కమలాపూర్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,మండల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా బడ్జెట్‌లో మొండిచేయి ఇది విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం..

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,మార్చి27:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి జరిగిన కేటాయింపులు చూస్తుంటే,ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తుపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్నప్పటికీ,విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం అత్యంత విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్‌లోని వైఫల్యాలను ఎండగట్టారుహామీలు ఒకట కేటాయింపులు మరొకటి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి15% నిధులు కేటాయిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం,బడ్జెట్‌లో కేవలం 8.22%(రూ. 26,674 కోట్లు)మాత్రమే కేటాయించి విద్యార్థి లోకాన్ని వంచించిందని ధ్వజమెత్తారు.?ఫీజు రీయంబర్స్మెంట్ డొల్లతనం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000కోట్ల పెండింగ్ రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్‌షిప్స్ బకాయిలు ఉంటే, బడ్జెట్‌లో కేవలం రూ.4,343 కోట్లు మాత్రమే కేటాయించడం అంటే చేతులు దులుపుకోవడమేనని విమర్శించారు.మిగతా బకాయిల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.ఉన్నత విద్యను నిర్వీర్యం చేసేలా ఈ కేటాయింపులు ఉన్నాయని మండిపడ్డారు.వసతి గృహాల విస్మరణ:యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు రూ.5,000 కోట్లు కేటాయించి, ఇప్పటికే ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు మరియు కస్తూరిబా పాఠశాలల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు.సొంత భవనాలు లేక,కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఈ బడ్జెట్ విద్యా అభివృద్ధి కోసం కాదు'విద్యా దారిద్ర్యానికి'దారి తీసేలా ఉందని ఆకాష్ నాయక్ ఆరోపించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి,విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని,పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ముల్కనూర్‌లో అంగరంగా వైభవంగా సీతారాముల కళ్యాణం







**మన ప్రజావాణి ప్రతినిధి చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సాంబారీ భారతమ్మ--కొమురయ్య స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, సీతారాముల కళ్యాణం కమిటీ చైర్మన్ పెసర రాజేశం హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వార్డు సభ్యులు గట్టు రేణుక, జెట్టిలత, మర్రి విజయలక్ష్మి, పందిపెల్లి కీర్తన, వంగల రాము, ఇరుకుల సూపిత్ కుమార్, పందిపెల్లి చంద్రశేఖర్, పిట్టల తిరుపతి, ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు బుర్ర తిరుపతి గౌడ్, బరిగల సదానందం, మారెళ్ళ కొమురయ్య, చిరంజీవి వెంకన్న కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ప్రధాన అర్చకులు చీమిరాల వంశీకృష్ణ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.అలాగే మల్యాల శ్రీనివాస్, రంగు స్వామి, బండారిపల్లి వెంకటేష్, బరిగల మధుకర్, పడాల కైలాసం, పైడిపల్లి దినేష్, నారాయణపురం సంపత్, పైడిపల్లి శశి, పైడిపల్లి సతీష్, వంగపల్లి సతీష్, పైడిపల్లి ఆంజనేయులు గౌడ్, గుండె సాయి, రంగు లక్ష్మయ్య, పడాల శ్రీశైలం, జెట్టి తిరుపతి, మెరుగు వీరేశం, బేటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రాముల వారికి పట్టు వస్త్రాల సమర్పణ ముస్లిం మహిళ



**జమ్మికుంట మార్చి 27( ప్రజావాణి):**అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి జమ్మికుంట పట్టణానికి చెందిన ఓ ముస్లిం మహిళ అబిదా భాను పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారుఅపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి జమ్మికుంట పట్టణానికి చెందిన ఓ ముస్లిం మహిళ అబిదా భాను పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అబీద భాను మాట్లాడుతూ తాను స్వయంగా తయారు చేసినటువంటి పట్టు వస్త్రాలు సమర్పించానని.. ఇక నుండి ప్రతి సంవత్సరం స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టువస్త్రాలు సమర్పిస్తానని తెలిపారు. ముస్లిం మహిళ భాను రాముల వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా గువ్వల రమేష్ రెడ్డి



**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 27** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం తెల్లనీళ్లపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో కొన్ని గ్రామాలకి చెందిన ముస్లిం సోదరీమణులు రమేష్ రెడ్డి ని కలిసి తమ సమస్యలను వివరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన పలువురు ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న రమేష్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కీర్తిశేషులు గువ్వల రామకృష్ణ రెడ్డి గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన వారసత్వాన్ని గువ్వల రమేష్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవం





**మన ప్రజావాణి రాయచోటి, మార్చి 27**అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగింది. రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో జరిగిన ఈ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన సతీమణి హరితమ్మతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి తమ భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ ప్రాంగణం అంతా భక్తి, ఆధ్యాత్మికతతో నిండిపోయింది. ఈ వేడుకలో మంత్రి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మేనల్లుడు మౌర్యా రెడ్డి, మంత్రి కుమారుడు మండిపల్లి ముచ్చల్ నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన ఈ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ వైభవంగా జరిగింది.

# అమ్మగూడెంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

- గ్రామ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ వాసంశెట్టి వేణు ఆధ్వర్యంలో అన్నదానం



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి మార్చి 27:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని అమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో శుక్రవారం సీతారాముల కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు సుంకర శ్రీను అడపాల పెంటయ్య కళ్యాణి కీర్తి ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు సత్యం రాము మాధవరావు అంజమ్మ రవి శంకర్ బ్రహ్మం సత్యం రామారావు విజయ తదితరులు పాల్గొన్నారు.

# సావర్ గావ్ లో కుస్తీ పోటీలు...

- గ్రామ పెద్దలు సమక్షంలో



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి మార్చ్ 27** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని సావర్గావ్ గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా ప్రతి ఏటా కుస్తీ పోటీలను నిర్వహిస్తామని అన్నారు... ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కపిల్ మాట్లాడుతూ.... శ్రీ రామ నావమి పండుగ సందర్భంగా కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నామనిట 100ఊ వంద రూపాయల నుండి చివరి కుస్తీ 2500 రూపాయలు నిర్వహిస్తామని అన్నారు.. అలాగే కుస్తీ పోటీలో మల్ల యోధులు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులో ఉన్న మల్ల యోధులు తరలివచ్చారని అన్నారు.. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని అన్నారు.. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. సర్పంచ్ కపిల్, ఉప సర్పంచ్ సుధాకర్ చవాన్, మాజీ సర్పంచ్ కిషాన్ పవర్, బాలాజీ పటేల్,రవి రాథోడ్, తదితరులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..

# జనగణన కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలి...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 27**భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జనగణన కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ నిర్వహణ పై సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం నిబంధనలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు. జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పోరేషన్ ఎంపీఎస్ ఓ లు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు ,సిబ్బంది తదితరులు ,పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం అందరికీ ఆచరణీయం.. మంత్రి వివేక్

- అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 27:**శ్రీరాముడు ఆచరించిన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి సతీమణి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు. శ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి మందమర్రి పట్టణంలోని వివిధ దేవాలయాలను సందర్శించి,అనంతరం జిల్లాలోని క్యాతనపల్లి, జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి మండలాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధి .త అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మెలియపుట్టి మండలము గుడ్డు భద్ర గ్రామంలో

- అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు.
- నూతనంగా నిర్మించిన రామాలయ నిర్మాణం చేసారు
- తొలి శ్రీరామనవమి వేడుకలు జరిగాయి.





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం గుడ్డిభద్ర గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగవైభవం గా జరిగాయి. గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ సీతారామాలయాని కి మొదటి ఏడాది జరుపుకుంటున్న శ్రీరామ నవమి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలనుండి భక్తులు తండో పతండాలుగా చేరుకుని శ్రీసీతారాములను దర్శించుకు న్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కమిటీ సభ్యులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయకమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టారు. భక్తులకు కమిటీ సభ్యులు,గ్రామస్తులు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం శ్రీసీతారాముల తిరువీధి ఊరేగింపు జరుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. కన్నులపండువగా జరిగిన శ్రీసీతారాముల కల్యాణాన్ని తిలకించిన భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీసీతారాముల కళ్యాణంలో ఉపయోగించిన ముత్యాల తలంబ్రాలను ఆలయకమిటీ సభ్యులు భక్తులకు అందజేశారు. గుడ్డిభద్ర గ్రామంలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది.

# భద్రాచలంలో దక్షిణ అయోధ్య రామయ్య కళ్యాణం కమనీయం

- అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం
- శ్రీ సీతారాముల కల్యాణం.. లోక కళ్యాణం...
- సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ.
- భద్రాచలం మిథిలా స్టేడియంలో కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్ర మూర్తి కళ్యాణం
- భక్తుల తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం..
- రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ.









**భద్రాచలం మన ప్రజావాణి (మార్చి 27):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీసమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్ర స్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రామాపురంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

- ఆలయ చైర్మన్ ఎడ్లపల్లి చిన్న వెంకటేశ్వర్లు

**చిలుకూరు మార్చి 27(ప్రజావాణి)** :చిలుకూరు మండల పరిధిలో ని రామాపురం గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరిగినది, ఆలయ చైర్మన్ ఎడ్లపల్లి చిన్న వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ మొదలుకొని ఎనిమిది గంటలకు మంగళ వాయిద్యాలతో మామిడి తోరణం అలంకారం చేశామన్నారు.స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్రమాసం నవమి పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న పుష్కరమున దివ్యముహూర్తాన స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించడం మాకు మా గ్రామ ప్రజలకు చాలా ఆనందంగా ఉంది అన్నారు ముఖ్యంగా మహిళలు ప్రతి ఇంటి నుంచి తలంబ్రాలను తెచ్చి ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారన్నారు



కళ్యాణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వామివారి శోభాయాత్ర ఉత్సవ విగ్రహాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు .ఉయ్యాల జోలా కార్యక్రమంతో ఉత్సవమూర్తులు ఆలయము ఆలయంలోకి ప్రవేశిస్తారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎడ్లపల్లి చిన్న వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు అర్చకులు జనార్ధనాచార్యులు, గ్రామ సర్పంచ్ వేమూరు సతీష్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ పాయిలి చంద్రకళ నరసింహారావు, వార్డు



నెంబర్లు గన్నా కోటేష్ వర్మ,మాజీ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ వేమూరి నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు వేమూరి సురేష్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

- టెలిఫోన్ కాలనీలో రాములోరి పెళ్లి సందడి
- తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు





**మేడిపల్లి మార్చి 27( మన ప్రజావాణి)** అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.శుక్రవారం టెలిఫోన్ కాలనీలో స్వామివారి కళ్యాణ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు.కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలు మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించిన కళ్యాణ వేడుకలకు కాలనీ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు.కళ్యాణోత్సవంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి,అనిత దంపతులు,సాయి లీలా వెంకటేష్ దంపతులు పాల్గొని కళ్యాణం చేశారు.మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.తరలివచ్చిన వేలాది మంది భక్తులు సీతమ్మ శ్రీరాముడు పెళ్లి వేడుకలను కల్లారా వీక్షించి దైవ భక్తుని చాటుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కళ్యాణోత్సవంలో కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రగిరి మార్ట్ ను ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాక

**భద్రాచలం/మన ప్రజావాణి (మార్చి 27):** భద్రాచలం పట్టణం ప్రజలకు, ఆదివాసి గిరిజన గ్రామాలలోని ప్రజలకు గిరిజన మహిళలు స్వతహాగా తయారు చేసే పౌష్టికారమైన ఆహార పదార్థాలతో పాటు, ఆర్గానిక్ సంబంధించిన నిత్యవసర సరుకులు సరసమైన ధరలకు అందించడానికి భద్రాచలం పట్టణంలో నెలకొల్పిన భద్రగిరి మార్ట్ శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం రోజు సాయంత్రం యూనిటీ అధికారులతో కలిసి భద్రగిరి మార్ట్ ను ఆయన సందర్శించి, గిరి మార్ట్ లో నిత్యవసర సరుకులను, ఆర్గానిక్ సంబంధించిన వివిధ రకాల సామాన్లను పరిశీలించిన అనంతరం, ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయి ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, సేంద్రీయ ఎరువులతో పండించిన ఉత్పత్తులు, ఎస్.హెచ్.జి గ్రూప్ మహిళలు తయారుచేసిన నాణ్యత గల ఇతర పదార్థాలు సరసమైన ధరలకు ప్రజలకు అందించడానికి భద్రగిరి మార్ట్ ను ప్రారంభిస్తున్నామని, ఈ సువర్ణ అవకాశాన్ని గిరిజన గ్రామాలలోని ప్రజలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో భద్రగిరి మార్ట్ ను సందర్శించి ఆరోగ్యకరమైన మీకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసి గిరిజనులకు చేయూత అందించాలని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్





రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, డిఈ హరీష్, మేనేజర్ ఆదినారాయణ, జిసిసి మేనేజర్ జయరాజ్, మ్యూజియం ఇన్చార్జి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలో రాములోరి కళ్యాణం

- భక్త రామదాసు జ్ఞాన మందిరంలో వైభవంగా కళ్యాణం
- పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి మన ప్రజావాణి:**ఖమ్మం జిల్లాలోని పల్లెలు పట్నాలలో మున్సిపాలిటీలలో శ్రీ శ్రీరాములోరి కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా పాలేరు నియోజకవర్గం లోని కంచర్ల గోపన్న,(భక్త రామదాసు జ్ఞాన మందిరములో) జన్మస్థానం నే లకొండపల్లి కేంద్రంలో శుక్రవారం భక్తరామదాసు ధ్యాన మందిరంలో జరిగిన కళ్యాణ వేడుకలలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రామిరెడ్డి పాల్గొన్నారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరంలోని ఉత్సవ విగ్రహాలతో పాటు రామదాసు కాంస్య విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. మండలం లోని నాచేపల్లి, కొత్తకొత్తూరు. మంగాపురంతండా గ్రామాలలో జరిగిన రాములోరి కళ్యాణం తిలకించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెగ్రిపోతులు 'అంజిని, వెంకన్న, బొందయ్య, భద్రయ్య. ధీరావత్ రాధాకృష్ణమూర్తి,లకుక్కల నరేష్, కడియాల నరేష్, మేకల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాహిత్య సాంస్కృతిక సంఘాల కవి సమ్మేళనం.

**చిత్తూరు మార్చి 27 ప్రజావాణి:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని స్థానిక విజయం డిగ్రీ కళాశాల చిత్తూరు నందు, చిత్తూరు జిల్లా సాహిత్య సాంస్కృతిక సంఘాల సమాఖ్య కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా సాహిత్య సాంస్కృతి సంఘాల సమాఖ్య విశ్రాంత అధ్యాపకులు, వల్లేరు హరినాయుడు, జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి, కుప్పం రెడ్డమ్మ సాహితీ పురస్కారాల ట్రస్ట్,అధినేత డాక్టర్ రామలక్ష్మి, ప్రముఖ రచయిత్రి ఎం.ఆర్ అరుణకుమారి, దక్షిణ భారత దేశ ఆహార పరిశ్రమల సమాఖ్య కోశాధికారి, గోవర్ధన బాబి, హరివిల్లు లలిత కళావేదిక అధ్యక్షులు బిల్లింటి భాస్కర్ రెడ్డి, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రంగాని సహదేవ నాయుడు, పాల్గొనడం జరిగింది. అనంతరం కవి సమ్మేళన కార్యక్రమంలో పలువురు సంఘాల మేధావులు కవులు రచయిత



లు, కళాకారులు, గాయకులు, కళాపోషకులు, సాహితివేత్తలు సాహితి పోషకులు, సమాజ సేవకులు, పలువురు వక్తలు పాల్గొని కవి సమ్మేళనంలో శీర్షికను అందించారు. అనంతరం శీర్షికను అందించిన పలువురు కవులకు, జిల్లా సాహిత్య సాంస్కృతిక సంఘాల సమాఖ్య ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించి మెమెంటో అందించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గడియ విజయకుమార్, దామోదరాచారి,నిజ లింగప్ప, నిర్మల,కొఠారి వెంకటరత్నం గడ్డం శాంత కుమారి, రమేష్ నాయుడు కేశవులు నాయుడు,సిద్ధమ్మ, పురుషోత్తం ఆచారి, గల్లా మాధవిలత, హసీనా బేగం, స్రవంతి,పూసల నరసింహులు, బి.లత, గాయత్రి, సంధ్యా శర్మ, శంకర అప్పాజీ, శ్రీనివాసయ్య, మాతయ్య, చంద్రయ్య, సునందన్ రెడ్డి, నాగభూషణమ్మ, శ్రీ రంజని అనంత కుమార్, జగదీష్ కుమార్,రాధా, కన్నయ్య నాయుడు, కలకట రెడ్డప్ప, వీరభద్ర గౌడు,చంద్రశేఖరయ్య, జీను రాజశేఖర్, కళావతి, కృష్ణంరాజు, మునిరత్నం, హేమలత, మిట్టూరు నాగరాజు, గీతా కుమారి, కట్టమంచి కృష్ణవేణి, గోవిందన్,ఢిల్లీ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత సేవామూర్తులు సహాయానికి ఎప్పుడూ ముందుండే

- చికిత్స పొందుతున్న బిట్ల కిరణ్ కి వైద్య ఖర్చుల నిమిత్తం ?1,20,000 ఆర్థిక సహాయం
- మాజీ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్ పి ఎస్ కే 8వార్డ్ మాజీ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత





**జమ్మికుంట మార్చి 27 ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం సహాయానికి ఎప్పుడూ ముందుండే మాజీ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్ పి ఎస్ కే 8వార్డ్ మాజీ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారుప్రమాదానికి గురై ఏకశిల మ్యాక్స్ కేర్ చికిత్స పొందుతున్న బిట్ల కిరణ్ కి వైద్య ఖర్చుల నిమిత్తం 1,20,000 ఆర్థిక సహాయం అందజేశారుఈ సందర్భంగా కిరణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారుప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవ చేయడం పొనగంటి సంపత్ కుమార్ పి ఎస్ కె నాయకత్వానికి నిదర్శనం

# అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు...

- పట్టు వస్త్రాలు సమర్పించిన చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్....

**మార్చి 27దుబ్బాక నియోజకవర్గం ప్రజావాణి** చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్.చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చేగుంట సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ సీతారాముల వారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫీ పాలక వర్గం సభ్యులు మంచికట్ల వంశీ,సాయి బాబా,శ్రీరామణి శ్రీను,కట్ట శివలక్ష్మి



శీను,సరస్వతి, తలారి నాగరాణి లింగం,షేక్ హరిఫ్,ఎల్లేష్,వల్ప మౌనిక మహేష్,అస్మా,ఉదయ్ రాజు,కటిక రవి,సికిందర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా జవాజి కుమార్ జెకె ఏకగ్రీవంగా ఎన్నిక

- రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కన్వీనర్ కనకం కుమారస్వామి
- చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రం

**జమ్మికుంట మార్చి 27 (ప్రజావాణి)**హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా జవాజి కుమార్ (జెకె) నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కన్వీనర్ కనకం కుమారస్వామి చేతుల మీదుగా



ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జవాజి కుమార్ జె కె మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, జిల్లా కన్వీనర్ కనకం కుమారస్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గత 14 సంవత్సరాలుగా విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.లాఠీ దెబ్బలు, తుపాకీ తూటాలకు భయపడకుండా ధర్నాలు, రాస్తారోకోలు, వంటవార్పులు, సాగరహారం, మానవహారం వంటి పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకపై ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధన కోసం అందరినీ ఏకం చేసి పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దబ్బేట రాజు, ఎండీ జానీ, కొమ్ము అశోక్, కంది దిలీప్ రెడ్డి, పుట్ట రాజు, ఒల్లాల శ్రీకాంత్, తుపాకుల సతీష్, జోడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**షాబాద్,మార్చి 27(ప్రజా వాణీ):**షాబాద్ మండల పరిధిలోని నాందార్ ఖాన్ పేట గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకకు గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పొన్నచైతన్య కృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ సీతారాముల కళ్యాణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కళ్యాణం వైభవంగా కొనసాగగా, భక్తులు హర్షధ్వానాలతో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం, మార్చి 28, 2026
మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ



# ఇందుర్తిలో మరణించిన స్నేహితుడి కుటుంబానికి తోటి విద్యార్థుల చేయూత

● బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన బుర్ర హనుమాండ్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయనతో కలిసి చదువుకున్న తోటి సహపాఠులు కలిసి ఆయన కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు బూడిద సదాశివ, అందె చిన్న స్వామి తెలిపారు. వారు మాట్లాడుతూ.. హనుమాండ్లు చిన్ననాటి నుండి తమతో కలిసి పదవ తరగతి వరకు చదువుకున్నారని, పేద కుటుంబానికి చెందిన ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఆయన భార్య కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నదని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా కొంతైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో తోటి సహపాఠులు కలిసి శుక్రవారం ఇందుర్తి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి హనుమాండ్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని సదాశివ, చిన్న స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల కుమార్, పులి శ్రీనివాస్, అందె తిరుపతి, చింతపూల రమేష్, జెల్ల రాజు, దొబ్బల బాబు, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల కేంద్రంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

● నూతన పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య





**చిలుకూరు మార్చి 27:(ప్రజావాణి):** శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సీతారాముల కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో సర్పంచి కొల్లు పుల్లమ్మ నాగయ్య పాత చిలుకూరులో గల శ్రీ కోదండరామలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. చిలుకూరు బస్టాండ్ సెంటర్లో శ్రీ అభయ వీరాంజనేయ స్వామి దేవాలయం, క్రొత్త రామాలయం, జేజే నగర్ కాలనీ,ఆర్ఎన్ఆర్ కాలనీల లో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు, భారీ ఎత్తున తరలివచ్చి స్వామి వారి కళ్యాణ వేడుకలకు తిలకించి దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వివిధ ఆలయాల కమిటీవారు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# గోదావరి నదిలో మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందం





**భద్రాచలం/మన ప్రజావాణి (మార్చి 27):** భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా గోదావరి వద్ద స్నానానికి వెళ్లిన హైదరాబాద్ కి చెందిన ఉదయ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడటం జరిగింది. ఆ సమయంలో అక్కడే విధులలో ఉన్న డీడీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక ఈతగాళ్లు వెంటనే స్పందించి బాధితుడిని రక్షించి అంబులెన్స్ లో హాస్పటల్ కి పంపడం జరిగింది. ఆపదలో ఉన్న వారిని సంరక్షించడానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిడిఆర్ఎఫ్) బృందం ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడటంతో, అక్కడే ఉన్న స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన డిడిఆర్ఎఫ్ బృంద సభ్యులైన ఆరెఎస్సై సుమంత్, కానిస్టేబుళ్ళు రమేష్, వినోద్ కుమార్, రాజేష్, ఫరీద్ బాబు, జమలయ్య, సాయి ఫణింద్ర, అనిల్ కుమార్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నేడు పోలవరం జిల్లా కలెక్టర్‌గా కె. దినేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**ప్రజావాణి ప్రతినిధి రంపచోడవరం, మార్చి 27** పోలవరం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా నియమితులైన కె. దినేష్ కుమార్, ఈనెల 28వ తేదీ (శనివారం) నాడు బాధ్యతలు చేపట్టనున్నారు. స్థానిక పీఎంఆర్సీ లోని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మరియు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశంనూతన కలెక్టర్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పక్కాగా సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఏపీఓ (జనరల్) డి.ఎన్.వి. రమణకు తగిన సూచనలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆరో వార్డులో నూతన బోరు వేసి ప్రజల దాహం తీర్చిన సర్పంచ్ సావిత్రి సాయ గౌడ్






**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 27:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఆరో వార్డులో నీటి సమస్య ఉండటంవల్ల సర్పంచ్ దృష్టికి కాలనీ వాసులు తీసుకెళ్లడంతో వేసవికాలం కాబట్టి వెంటనే నీటి సమస్యలు తీరుస్తానని ప్రజలకు హామీ ఇవ్వడంతో నూతనంగా బోరు వేయించి నూతన బోరు బిగించడం జరిగింది.. శుక్రవారం రోజున సర్పంచ్ సావిత్రి సాయ గౌడ్ చేతుల మీదుగా మోటార్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రజల సేవ చేయడమే మా లక్ష్యమని ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని మాట్లాడారు.. సర్పంచ్ కు ఆ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వార్డ్ నెంబర్ చంద్రకళ, ముదిరాజ్ మండల అధ్యక్షులు భూమన్న, తదితరులు పాల్గొన్నారు..

# కమనీయం రాములోరి కళ్యాణం...

- సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతు..
- వేడుకకు హాజరైన భక్తజనం
- ఆకాశమంత పందిరి...!
- భూదేవంత మండపం...!
- వేదగోష పరిమళాలు...!
- జయ జయ ద్వానాలు...!
- ఇది..భద్రగిరినా...!
- దక్షిణఅయోధ్యపురినా...!
- సర్వాద్రి సర్వారంలో భక్తుల సంభ్రమాశ్చర్యాలు...!







**సుజాతనగర్/మన ప్రజావాణి (మార్చి 27):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలోని శ్రీ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య అతి వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని దర్శించుకొని భక్తి పారవశ్యంలో మునిగి పోయారు. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, రామ నామస్మరణతో ఆలయం మార్మోగింది. అనంతరం భక్తులు రాము లోరిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, పాలకవర్గ సభ్యులు,సర్పంచ్,వార్డ్ మెంబర్లు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# కళ్యాణం..కమనీయం రాములోరి కళ్యాణ మహోత్సవం...

- బండసోమరం గ్రామంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు.
- పట్టు వస్త్రాలు , ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సర్పంచ్ ఉప సర్పంచ్.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 27** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో గ్రామ సర్పంచ్ కాటిక అనుజ రాణి జంగయ్య , ఉప సర్పంచ్ నల్లమాసు అశ్విని రాజుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో , వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించగా మభక్తజనం మురిసిపోయారు. కళ్యాణ మహోత్స వాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు , ముత్యాల తలంబ్రాలు సమర్పించి , అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రామచంద్రుడి దివ్య ఆశీర్వాదాలు పొందారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బండసోమరం గ్రామం మొత్తం భక్తి వాతావరణం నెలకొని , జై శ్రీరాం నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ నవమి పండుగ మన సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక , ప్రజలందరూ ఐక్యంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుండేటి విజయ్య , రావి శ్రీహిత రాజేందర్ రెడ్డి , పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ సౌజన్య లక్ష్మారెడ్డి , వార్డు సభ్యులు నల్లమాసు రాజు , సురపంగ మైసమ్మ రాములు , సురపంగా స్వామి , నల్లమాసు భాను , భూషబోయిన శ్రావణి బిక్షపతి , మజ్జిగ సంతోష్ , కోల్తూరి బాలరాజు , ఏమాల కలమ్మ , మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ , హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- ముఖ్యఅతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు
- అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో





**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 27:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మారుతీ నగర్ లోని హనుమాన్ టెంపుల్ లో అత్యంత ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, బండి సదానందం యాదవ్ లు మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులను సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న వితరణ కార్యక్రమాన్ని అత్యంత పవిత్రంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపు..ప్రధాని మోదీకి కృతజ్ఞతలు..

● బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్..



**తిరుమలాయపాలెం, ప్రజావాణి:** పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను భారీగా తగ్గించిన ప్రధాని మోదీకి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..సామాన్య,మధ్య తరగతి ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. పెట్రోల్‌పై లీటర్‌కు రూ.10 వరకు ఎక్సైజ్ సుంకం తగ్గించగా, డీజిల్‌పై సుంకాన్ని పూర్తిగా రద్దు చేయడం ప్రజలకు పెద్ద ఊరటనిచ్చే చర్య అని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా తీసుకున్న ఈ నిర్ణయంతో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ˇట్టుబడి ఉందని మరోసారి నిరూపించుకుందని ఆయన అన్నారు. ఇంధన కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే ధరలు నియంత్రణలో ఉంచడం కేంద్ర ప్రభుత్వ సమర్థ పాలనకు నిదర్శనమని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి మరియు కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు.

# టీలో చక్కెరకు బదులు ఇవి వాడి చూడండి: అస్సలు వదలరు

ఉదయం నిద్ర లేవగానే పరగడుపున టీ తాగే అలవాటు చాలామందికి ఉంటుంది. వేడి వేడి టీ కడుపులో పడ్డాకే మిగిలిన పనుల్లో నిమగ్నమవుతారు. అలాంటి వారు కొంచెం తమ అలవాట్లను మార్చుకోక తప్పదు. ఎందుకంటే– ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల ఆరోగ్యంపై కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి కాబట్టి. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల జీర్ణశక్తి బలహీనపడుతుంది. ఎసిడిటీ సమస్యకు దారి తీస్తుంది. శరీరంలో పోషకాల శోషణపై ప్రభావం చూపడం వంటి సమస్యలు తలెత్తుతాయి. పైగా టీలో చక్కెర కలుపుకోవడం సర్వసాధారణం. ఇందులో చక్కెర వినియోగాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు నిపుణులు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ప్రకారం అధిక చక్కెర ఊబకాయం, టైప్ 2 మధుమేహం, గుండె, కొవ్వు కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. ఇది దీర్ఘకాలిక మంట, దంత క్షయం వంటి ఇతర అనారోగ్యాలకు కూడా దారితీసే అవకాశం ఉంది. అధిక చక్కెర బరువు పెరగడానికి కారణమని చాలామందికి తెలుసు. ఆరోగ్య కారణాలతో టీ సేవించడాన్ని మానేయాల్సిన పనిలేదు. చక్కెర లేకుండానే రుచికరమైన, తీయని పానీయాలను సిద్ధం చేసుకోవచ్చు. సహజ పదార్థాలతో తీయగా చేయడం ఇప్పుడు ట్రెండ్. ఇప్పుడు వీటి గురించి తెలుసుకుందాం. ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం స్టెవియా..చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం స్టెవియా. ఇది మొక్కల ఆధారిత సహజ స్వీటెనర్. తీయగా ఉన్నా రక్తంలో చక్కెరను పెంచదు. ఆకు/పొడి/ద్రవ రూపాల్లో లభిస్తుంది. health.clevelandclinic.org ప్రకారం ఈ జీరో–కేలరీల స్వీటెనర్ గ్లూకోజ్ నియంత్రణ, రక్తపోటును మెరుగుపరిచి, మధుమేహం నిర్వహణకు సురక్షితం. కొబ్బరి చక్కెర..కొబ్బరి నుండి తీసిన చక్కెర మరొక సహజ ప్రత్యామ్నాయం. దీని రుచి కొంత బెల్లాన్ని పోలి ఉంటుంది. టీకి ప్రత్యేకమైన సువాసనను తీసుకొస్తుంది ఇది. ఆరోగ్య స్పృహ ఉన్న వినియోగదారులలో ఇది బాగా ప్రాచుర్యం పొందుతోంది. మాంక్ ఫ్రూట్..మాంక్ ఫ్రూట్ ఇటీవల సామాజిక మాధ్యమాలలో బాగా ప్రాచుర్యం పొందుతోంది. చక్కెర కంటే తీయగా ఉన్నా శరీరంపై ప్రభావం తక్కువ. ఇది చక్కెర మాదిరిగానే రుచిని ఇస్తుంది. విదేశాల్లో దీని వినియోగం అధికం. మాంక్ ఫ్రూట్‌లో మొగ్రోసైడ్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇది ఆరోగ్యానికి ప్రయోజనకరం. దీనిని టీ, కాఫీ, బేకరీ వస్తువుల్లో చక్కెరకు బదులుగా వాడవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచదని అధ్యయనాలు సూచిస్తున్నాయి. తేనె, చక్కెర లేకుండా టీని తీయగా చేయడానికి ప్రసిద్ధ, ఆరోగ్యకరమైన సహజ ప్రత్యామ్నాయం. ఇది ఏ పానీయానికైనా అద్భుతమైన స్వీటెనర్. ప్రయోజనాలు చెక్కుచెదరకుండా ఉండాలంటే, టీ కొద్దిగా చల్లబడిన తర్వాతే తేనె కలపాలి. ఇతర ప్రత్యామ్నాయాలు లేకపోతే, బెల్లంతో టీ చేసుకోవచ్చు.

# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ.. ఇక పరుగుల వరద పారడం ఖాయమా

క్రికెట్ ప్రపంచంలో తారాజువ్వ మాదిరిగా వచ్చిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం భారత క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. కేవలం 14 ఏళ్ల 23 రోజుల వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించాడు. తన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతిని సిక్సర్‌గా మలచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అంతటితో ఆగకుండా, కేవలం మూడో మ్యాచ్‌లోనే గుజరాత్ టైటాన్స్ పై 35 బంతుల్లో సెంచరీ సాధించి, యూసుఫ్ పఠాన్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును బద్దలు కొట్టాడు.ఐపీఎల్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ వైభవ్ తన సత్తా చాటాడు. ఇటీవల జరిగిన అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లాండ్‌పై కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు (15 సిక్సర్లు, 15 ఫోర్లు) చేసి భారత్‌కు టైటిల్ అందించాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల్లోనూ అతని ప్రదర్శన నిలకడగా ఉండటం




విశేషం.అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు కనీస వయసు 15 సంవత్సరాలు. మార్చి 27, 2026 నాటికి వైభవ్ 15వ ఏట అడుగుపెట్టడంతో, అధికారికంగా టీమిండియా సీనియర్ జట్టుకు ఎంపికయ్యే అర్హత సాధించాడు. గతంలో పాకిస్థాన్‌కు చెందిన హసన్ రజా అతి చిన్న వయసులో టెస్ట్ క్రికెట్ ఆడిన రికార్డు ఉంది. ఇప్పుడు వైభవ్ కూడా అదే దారిలో ముందుకు సాగుతున్నాడు. త్వరలోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలతో కలిసి ఆడే అవకాశం ఈ యువ సంచలనానికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బిజీగా ఉన్న అతడు, మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్‌లో మళ్లీ బరిలోకి దిగనున్నాడు.ఇక భవిష్యత్తుపై చూస్తే, 2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా సెలెక్టర్లు వైభవ్‌ను కూడా పరిశీలించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అతని ప్రస్తుత ఫామ్, ఆత్మవిశ్వాసం చూస్తుంటే, బీసీసీఐకి ఇది తీపి తలనొప్పిగా మారే అవకాశముంది. మొత్తానికి, చిన్న వయసులోనే భారీ రికార్డులు సృష్టిస్తూ ముందుకు దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ భారత వ్యక్తమవుతోంది.

## భారత ఫుట్‌బాల్ జట్టుకు అవమానం.. స్టేడియంలోకి అనుమతించని సిబ్బంది



ఆసియా కప్ క్వాలిఫయర్‌పై గురి పెట్టిన భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టుకు ఘోర అవమానం జరిగింది. ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు వెళ్లిన హెడ్‌కోచ్ ఖలీద్ జమిల్ ఆటగాళ్లను స్టేడియం లోపలికి అనుమ తించలేదు. ఫలితంగా మ్యాచ్‌కు ముందు జరగాల్సిన మీడియా సమావేశం జరుగలేదు. ఫుట్‌బాల్ టీమ్‌ను స్టేడియంలోకి ఈమధ్య కాలంలో పేలవమైన ఆటతో నిరాశపరుస్తున్న భారత ఫుట్‌బాల్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏఎఫ్‌సీ ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో హాంకాంగ్ మ్యాచ్‌కు సిద్ధమవ్వాలనుకున్న బ్లూ టైగర్స్‌కు కొచ్చిలోని స్టేడియం లోపలికి అనుమతి లభించలేదు. గురువారం కోచ్ ఖలీద్ జమిల్, ముగ్గురు ఆటగాళ్లు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లారు. కానీ, ఆలిండియా ఫుట్‌బాల్ సంఘం బాకీ డబ్బులు చెల్లించని కారణంగా వారిని సిబ్బంది లోపలికి అనుమతించలేదు.ఈ ఘటనపై కొచ్చి ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు నవాస్ మీరన్ మాట్లాడుతూ.. అలా ఏం జరగలేదని మొదట బుకాయించాడు. చిన్న సాంకేతిక సమస్య ఏర్పడిందని.. అందుకే కోచ్, ఆటగాళ్లను అనుమతించలేదని అతడు చెప్పాడు. అయితే.. షెడ్యూల్ ప్రకారం భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసుకోవచ్చని మీరన్ వెల్లడించాడు. 'ఆసియా కప్ క్వాలిఫయర్ షెడ్యూల్ ప్రకారం జరుగుతుంది. గురువారం జరిగిన సంఘటనకు చిన్నపాటి సాంకేతిక సమస్యే కారణం. ఈ సమస్య త్వరగా పరిష్కారం కానుంది' అని మీరన్ పేర్కొన్నాడు.

## ముంబై ఇండియన్స్‌పై రోహిత్ శర్మ హ్యాట్రిక్.. లిస్ట్‌లో ఎవరెవరు ఉన్నారంటే..



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విజయవంతమైన సారథుల్లో ఒకడైన రోహిత్ శర్మ అలవోకగా సిక్సర్లు కొడుతాడని తెలుసు. బౌలర్లను వణికిస్తూ తనమార్క్ ఫుల్‌షాట్లతో అలరించే హిట్ మ్యాన్‌కు ఐపీఎల్‌లో అరుదైన రికార్డుంది. బ్యాటుతో విధ్వంసం సృష్టించే రోహిత్.. బంతితోనూ రాణించి హ్యాట్రిక్ తీశాడు. అది కూడా ముంబై ఇండియన్స్‌పైన. ఐపీఎల్ చరిత్రలో అమిత్ మిశ్రా మూడు సార్లు ఈ ఫీట్‌తో రికార్డు నెలకొల్పాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఇప్పటివరకూ వరుసగా మూడు వికెట్లు తీసిన బౌలర్లు ఎవరంటే..ఐపీఎల్ కొత్త సీజన్ వస్తుందంటే చాలు రికార్డుల గురించిన చర్చ జరుగుతుంది. అత్యధిక పరుగులు, ఎక్కువ వికెట్లు.. రికార్డు బ్రేకర్స్ ఎవరు? వంటివి ఓసారి గుర్తు చేసుకుంటారంతా. హ్యాట్రిక్ తీసిన బౌలర్ల పేర్లు కూడా తెరమీదకు వస్తుంటాయి. వీరిలో అమిత్ మిశ్రా రికార్డు స్థాయిలో మూడుసార్లు హ్యాట్రిక్ తీశాడు. ఆరంభ సీజన్‌లోనే దక్కన్ చార్జర్స్‌పై వరుసగా మూడు వికెట్లు తీసిన ఈ లెగ్ స్పిన్నర్.. 2011లో కింగ్స్ లెవన్ పంజాబ్‌పై, 2013లో పుణే వారియర్స్‌పై హ్యాట్రిక్ నమోదు చేశాడు.భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రెండుసార్లు హ్యాట్రిక్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ 2009లో ముంబై ఇండియన్స్‌పై హ్యాట్రిక్ తీశాడు. వరుస బంతుల్లో అభిషేక్ మూడో వికెట్ సాధించాడు.

# భారత జట్టుకు అవమానం.. స్టేడియంలోకి నో ఎంట్రీ

భారత ఫుట్‌బాల్ జట్టుకు కేరళలోని కొచ్చిలో చేదు అనుభవం ఎదురైంది. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం యాజమాన్యం, అధికారుల మధ్య సమన్వయం లోపం కారణంగా టీమిండియా హెడ్ కోచ్, ఆటగాళ్లను స్టేడియం లోపలికి అనుమతించకపోవడం ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఏఎఫ్సీ ఆసియా కప్ 2027 క్వాలిఫయర్స్‌లో భాగంగా హాంగ్‌కాంగ్‌తో జరగనున్న మ్యాచ్‌కు ముందు నిర్వహించాల్సిన ప్రీ-మ్యాచ్ మీడియా సమావేశం సందర్భంగా ఈ హైడ్రామా జరిగింది. భారత జట్టు హెడ్ కోచ్ ఖలీల్ జమీల్, కొంత మంది ఆటగాళ్లతో కలిసి మీడియా సమావేశం కోసం స్టేడియానికి చేరుకున్నారు. అయితే కేరళ ఫుట్‌బాల్ అసోసియేషన్ స్టేడియం నిర్వహణ సంస్థకు చెల్లించాల్సిన సెక్యూరిటీ డిపాజిట్ ఇంకా జమ చేయలేదనే కారణంతో భద్రతా సిబ్బంది వారిని లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు.ప్రెస్ కాన్ఫరెన్స్ రద్దుగురువారం మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన ఈ అధికారిక విలేకరుల సమావేశం, అధికారుల నిర్లక్ష్యం వల్ల చివరి నిమిషంలో రద్దయింది. ఆటగాళ్లను గేటు వద్దే నిలిపివేయడంపై అభిమానులు మండిపడుతున్నారు. భారత ఫుట్‌బాల్ చరిత్రలో 13 ఏళ్ల తర్వాత ఒక స్వదేశీ కోచ్ సారథ్యంలో జట్టు ఆడుతున్న క్రమంలో ఇలాంటి ఘటన జరగడం గమనార్హం.ఈ వివాదంపై ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. స్టేడియం అప్పగింత ప్రక్రియలో కొన్ని పరిపాలనాపరమైన అడ్డంకులు ఎదురైన మాట వాస్తవమేనని.. అయితే మ్యాచ్ నిర్వహణకు ఎటువంటి ముప్పు లేదని స్పష్టం చేసింది. మార్చి 29 నాటికి స్టేడియం పూర్తిగా తమ నియంత్రణలోకి వస్తుందని.. షెడ్యూల్ ప్రకారం మార్చి 31న రాత్రి 7 గంటలకు మ్యాచ్



జరుగుతుందని హామీ ఇచ్చింది.
కొచ్చి స్టేడియంలో కొత్తేమీ కాదు..
కొచ్చిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కేరళ బ్లాస్టర్స్ ఎఫ్సీ ప్రెస్ కాన్ఫరెన్స్ సమయంలో కూడా కోచ్ డేవిడ్ కటాలా, ప్లేయర్ రోలిన్ బోర్గ్స్‌లను మీడియా గదిని ఖాళీ చేయాలని ఆదేశించి వివాదానికి తెరలేపారు. దాదాపు 10 ఏళ్ల తర్వాత కొచ్చిలో ఓ అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతున్న తరుణంలో ఇలాంటి నిర్వహణ లోపాలు బయటపడటం విమర్శలకు దారితీస్తోంది.

# ఐపీఎల్ ఓపెనర్: మెట్రో రైల్ లో ఫ్రీ ట్రావెల్: మంత్రులకూ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ దగ్గరికొచ్చింది. రేపే ఓపెనర్. తొలి మ్యాచ్.. నిరుటి ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఓపెనర్ కు బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. ప్రస్తుతం 10 జట్లు తమ సన్నాహకాల్లో నిమగ్నం అయ్యాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోన్నారు.ఈ మ్యాచ్ కోసం చిన్నస్వామి స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టం అయ్యాయి. నగర పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ దీనిపై సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. 2,000 మంది పోలీసులను స్టేడియం వద్ద మోహరింపజేయనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉండేలా అంబులెన్స్‌లను సిద్ధం చేశారు. క్యూఆర్ కోడ్ టికెటింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టాం. మ్యాచ్‌కు కొద్దిరోజుల ముందు నుంచే పోలీస్ శాఖ అప్రమత్తమైంది. మాక్ డ్రిల్ నిర్వహించింది. గత దుర్ఘటనలు పునరావృతం కాకుండా, భద్రతా లోపాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. సివిల్ డిఫెన్స్, గరుడ ఫోర్స్, అగ్నిమాపక శాఖ బృందాలు అందుబాటులో ఉంటాయి. స్టేడియంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను కమాండ్ సెంటర్, కమిషనర్ కార్యాలయాలకు అనుసంధానించి నిఘా ఉంచారు.స్టేడియం లోపలా, వెలుపలా తొమ్మిది అంబులెన్స్‌లు, వాటి రాకపోకలకు ప్రత్యేక మార్గాలున్నాయి. విధుల్లో ఉన్న పోలీసులు మ్యాచ్ చూడటానికి లేదా తమ స్థలాలను విడిచి వెళ్లడానికి అనుమతి లేదు. గేట్ల నియంత్రణ పూర్తిగా పోలీసుల చేతుల్లోనే ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. టికెట్లు ఉన్నవారు మాత్రమే స్టేడియం వద్దకు రావాల్సి ఉంటుంది. రోడ్లపైకి రావడం, ఆటగాళ్ల వాహనాలకు అడ్డుపడటం నిషేధం. భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు పార్కింగ్ ప్రాంతాలు, రోడ్ డైవర్షన్లు ఏర్పాటయ్యాయి.



మ్యాచ్‌కు పేపర్ టికెట్లకు బదులుగా క్యూఆర్ కోడ్ ఆధారిత టికెట్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. టికెట్లు ఉన్న వారికి మెట్రో ప్రయాణం ఉచితం. అభిమానుల కోసం అయిదు ప్రదేశాలలో పార్కింగ్ కల్పించారు. అక్కడి నుంచి బస్సుల ద్వారా స్టేడియానికి చేరవచ్చు. స్టేడియం చుట్టూ అదనంగా 50 సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచారు.ఐపీఎల్ ఏర్పాట్లపై కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ ఈ ఉదయం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో సమావేశం అయ్యారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు టికెట్ల కేటాయింపు అంశం కూడా ఈ సందర్భంగా వారి మధ్య ప్రస్తావనకు వచ్చింది. వారి కుటుంబాలకు నాలుగు చొప్పున కేటాయించాలని కోరగా.. దీనికి ఆయన నిర్ద్వందంగా తిరస్కరించారు. సాధ్యం కాదని తేల్చి చెప్పారు.
ఐపీఎల్ టిక్కెట్ల కోసం రాష్ట్ర ఎమ్మెల్యేల డిమాండ్‌పై ఈ సందర్భంగా శివకుమార్ స్పందించారు. నాలుగు టిక్కెట్లు ఇవ్వడం సాధ్యం కాదని కేఎస్సీఏ తేల్చి చెప్పిందని, అందుకే ఒక్క ఓపెనర్ కు మాత్రమే రెండు టికెట్లు ఇవ్వడానికి అంగీకరించిందని అన్నారు. గతంలో ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రికి ఒక్కో సీటు కేటాయించేవారని, ప్రస్తుతం, కుటుంబ సభ్యులు మ్యాచ్‌లకు హాజరయితేనే రెండు టిక్కెట్లు ఇవ్వాలని మేము అభ్యర్థించినట్లు తెలిపారు. ఓపెనర్ కు రెండు టిక్కెట్లు లభిస్తాయని, తదుపరి మ్యాచ్‌లకు తర్వాత నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## ఆర్సీబీ మరో స్ట్రోక్.. ఫిట్‌నెస్ టెస్టులో విఫలమైన స్టార్ పేసర్

ఐపీఎల్ ఆరంభానికి ముందే పలు ఫ్రాంచైజీలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. పలు జట్లకు చెందిన కీలక ఆటగాళ్లు గాయాలతో టోర్నీ నుంచి వైదొలిగారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సైతం అదే పరిస్థితి ఎదుర్కొంటోంది. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. మరో విదేశీ పేసర్ సైతం ఐపీఎల్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. శ్రీలంక ఆటగాడు నువాన్ తుషార కు ఆ దేశ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడమే అందుకు కారణం.పంతొమ్మిదో సీజన్‌లో ఆర్సీబీని పేసర్ల కొరత వెంటాడుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. కేసులో ఇరుక్కున్న యశ్ దయాల్‌పై ఫ్రాంచైజీ వేటు వేసింది. ఈ పరిస్థితుల్లో మరో పేసర్ నువాన్ తుషార మెగా టోర్నీలో ఆడడంపై ఇంకా స్పష్టత రాలేదు. శ్రీలంక బోర్డు అతడికి ఇంకా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాంతో, తుషార ఈ సీజన్‌కు అందుబాటులో ఉండడంపై




సందేహాలు నెలకొన్నాయి.ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకేశ్రీలంక క్రికెట్ బోర్డు ఇటీవల ఫిట్‌నెస్ ప్రమాణాల విషయంలో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. ఎవరైనా సరే ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకే విదేశీ లీగ్స్, ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడేందుకు అనుమతి లభిస్తుంది. తుషార విషయానికొస్తే ఈమధ్య గాయపడలేదు. బౌలింగ్ చేసేందుకు అతడు సిద్ధంగా ఉన్నాడు. కానీ, లంక బోర్డు నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలను అందుకోవడంలో మనోడు విఫలమయ్యాడు.

## ఆ తగ్గింపు వినియోగదారులకు కాదు.. కంపెనీలకు మాత్రమే



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించినా వాహనదారులకు ఎలాంటి ఊరట లభించలేదు. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ఇవాళ ఉదయం కేంద్రం ప్రకటించింది. అయితే ఈ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు చేరదని, రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయని తెలిపింది. ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది .ప్రస్తుత అంతర్జాతీయ ధరల ప్రకారం.. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థలు లీటర్ పెట్రోల్‌పై సుమారు రూ.26, లీటర్ డీజిల్‌పై రూ.81.90 చొప్పున నష్టపోతున్నాయి. ఈ కంపెనీలు రోజుకు మొత్తంగా రూ.2,400 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది. తాజాగా తగ్గించిన రూ.10 ఎక్సైజ్ సుంకం ఈ నష్టాల్లో కొంత భాగాన్ని భర్తీ చేస్తుందని, దీనివల్ల సరఫరాకు అంతరాయం కలుగకుండా చూసుకోవచ్చని పేర్కొన్నది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా గత నెల రోజుల్లోనే అంతర్జాతీయంగా ముడి తెలిపింది.

# మొదటి రోజే పరువు పాయే తెల్ల బంతి కాస్తా గులాబీగా మారింది



పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ ఆరంభమే కామెడీని తలపిస్తోంది.
లాహోర్లోని గడాఫీ స్టేడియంలో లాహోర్ ఖలందర్స్, హైదరాబాద్ కింగ్స్‌మెన్ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో ఓ వింత పరిస్థితి ఎదురైంది.స్టేడియంలో ప్రేక్షకులు లేకపోవడం, వీఐపీల హంగామా వంటి వివాదాలు సరిపోవన్నట్లు.. ఇప్పుడు ఏకంగా బంతి రంగు మారిపోవడం క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. ఆట సాగుతుండగానే తెల్లటి బంతి కాస్తా గులాబీ రంగులోకి.. ఆపై ఎర్రగా మారిపోయింది. దీనికి కారణం హైదరాబాద్ కింగ్స్‌మెన్ ఆటగాళ్లు ధరించిన జెర్సీల రంగు బంతికి అంటుకోవడమే. సాధారణంగా బంతిని మెరిపించడానికి ప్లేయర్లు తమ దుస్తులకు రుద్దుతుంటారు. అలా రుద్దినప్పుడు జెర్సీ రంగు బంతికి అంటుకుని అది రంగు మారిపోయింది.ఫిర్యాదు చేసిన లబుషేన్.. అంపైర్లు షాక్హైదరాబాద్ కింగ్స్‌మెన్ కెప్టెన్ మార్నస్ లబుషేన్ ఈ విషయాన్ని గమనించి వెంటనే అంపైర్లకు ఫిర్యాదు చేశాడు. "నా కెరీర్లో బంతి రంగు ఇలా మారిపోవడం ఎప్పుడూ చూడలేదు" అని లబుషేన్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సాధారణంగా బ్యాట్ లేదా ప్యాడ్ తగిలితే కొంచెం రంగు అంటుకుంటుంది.. కానీ ఇలా జెర్సీ వల్ల బంతి కలర్ మారడం అత్యంత అసాధారణమని లబుషేన్ పేర్కొన్నాడు. పరిస్థితిని గమనించిన అంపైర్లు వెంటనే బంతిని మార్చాల్సి వచ్చింది.నెట్టింట ట్రోల్స్.. పింక్ బాల్ మ్యాచ్ అంటూ సైటైర్లు
ఈ ఘటనపై సోషల్ మీడియాలో నెటిజన్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డును ఉతికారేస్తున్నారు. "అంతర్జాతీయ స్థాయి లీగ్‌లో ఇంత నాసిరకం జెర్సీలు వాడుతారా!" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఓడిపోయినప్పటికీ హైదరాబాద్ కింగ్స్‌మెన్ జట్టు అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా వ్యంగ్యంగా స్పందించింది. "పీఎస్ఎల్ చరిత్రలోనే తొలి పింక్ బాల్ మ్యాచ్ గెలిచినందుకు ప్రత్యర్థి జట్టుకు అభినందనలు" అంటూ పోస్ట్ చేయడంతో
ఈ విషయం మరింత వైరల్ అయింది.

# రామ్‌చరణ్ 'పెద్ది' గ్లింప్స్ పై రివ్యూ

రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనాలను సృష్టిస్తోంది. గ్లింప్స్ లో రామ్ చరణ్ లుక్ చూస్తుంటే మళ్ళీ 'రంగస్థలం' నాటి చిట్టిబాబు గుర్తుకు వస్తున్నాడని చెప్పొచ్చు. అయితే ఆ క్యారెక్టర్ కన్నా బాగా డెప్త్ ఉన్న క్యారెక్టర్ లా కనిపిస్తోంది. గడ్డం, మాసిపోయిన బట్టలు, ఆ నడకలో ఉన్న గంభీర్యం చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డారో చెబుతున్నాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ఉన్నా, ఇది ఒక ఎమోషనల్ యాక్షన్ డ్రామా అని అర్థమవుతోంది. అభిమానులకు పూనకాలు వచ్చేలా వాయిస్ ఓవర్‌బుచ్చిబాబు 'ఉప్పెన'లో చూపించిన విజువల్ గ్రాండియర్ ఈ సినిమాలో కూడా కనిపించింది. ఉత్తరాంధ్ర నేటివిటీని చాలా సహజంగా, పవర్‌ఫుల్ గా తెరకెక్కించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ గ్లింప్స్ కి ప్రాణం పోసింది. గ్లింప్స్



లో వచ్చే ఆ పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్ మెగా-నందమూరి అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. ఆర్ఆర్ఆర్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ కు, రామ్ చరణ్ కు మధ్య ఉన్న స్నేహబంధాన్ని ఈ గ్లింప్స్ బయటపెట్టింది. ఉత్తరాంధ్ర యాస, అక్కడి వాతావరణాన్ని చాలా 'రా' గా చూపించారు. కలర్ గ్రేడింగ్, ఫ్రేమింగ్ టాప్ క్లాస్ లో ఉన్నాయని చెప్పొచ్చు. గ్లోబల్ స్టార్ ఇమేజ్ కు తగ్గట్టుగా ఒక కొత్త రకమైన మాస్ ఎలివేషన్ రామ్ చరణ్ ఇచ్చారు. 'పెద్ది' గ్లింప్స్ కేవలం ఒక టీజర్ మాత్రమే కాదు, ఇది రామ్ చరణ్ బాక్సాఫీస్ వద్ద చేయబోయే విధ్వంసానికి ఒక చిన్న ఉదాహరణలా కనిపిస్తోంది. భారీగా పెంచిన బాడీని చూపిస్తూ, స్పోర్ట్స్ డ్రామాకు తాను ఎంత సరిగ్గా నప్పుతానో రామ్ చరణ్ మేకోవర్ స్పష్టం చేసింది.

ఈ సినిమా చూసిన తర్వాత ఈ పాత్రలో చెర్రీని తప్పితే మరొకరిని ఊహించలేం. అంతగా ఈ పాత్రలో రామ్ చరణ్ లీనమయ్యారు. నిజం చెప్పాలంటే జూనియర్ ఎన్టీఆర్ ఈ సినిమాను వదులుకొని తప్పుచేశాడనిపిస్తోంది. అద్భుతమైన డ్రామాగా బుచ్చిబాబు దీన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. అతను సుకుమార్ శిష్యుడిగా, తన టాలెంట్ ను కూడా బయటపెడుతున్నారు.

# 'బాహుబలి2', 'పుష్ప2'లో నిజమైన ఇండస్ట్రీ హిట్ ఏది



ధురంధర్2 భారీ హిట్ కొట్టడంతో ఇప్పుడు తెలుగులో సినీ ప్రియులంతా సోషల్ మీడియాలో పెద్ద చర్చ పెట్టారు. అదేమిటంటే.. బాహు బలి 2 పెద్ద హిట్టా? పుష్ప2 పెద్ద హిట్టా అని. బాహుబలి 2 ప్రపంచవ్యాప్తంగా 1,850 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు సాధించి ఇండియన్ సినిమా చరిత్రలోనే సరికొత్త రికార్డు నెలకొల్పింది. ముఖ్యంగా హిందీ వెర్షన్‌లో అప్పట్లోనే 500 కోట్లకు పైగా వసూలు చేయడం ఒక సంచలనం అని చెప్పొచ్చు. ఎందుకంటే టికెట్ ధరలు కూడా అప్పుడు చాలా తక్కువ. భారతీయ సినిమాకు 'పాన్-ఇండియా' మార్కెట్ ఉందనే విషయాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన సినిమా ఇది. అప్పటివరకు ఉన్న అన్ని ప్రాంతీయ రికార్డులను క్లీన్ స్వీప్ చేసింది. జాతీయ స్థాయిలో ఒక తెలుగు సినిమాకు దక్కిన గౌరవం పరంగా దీనికి సాటి మరొకటి లేదు. అంతేకాదు.. అప్పటి నుంచి తెలుగు సినిమానే భారతీయ సినీ పరిశ్రమను శాసించే స్థితికి చేరుకుంది. ఇదంతా రాజమౌళి చలవే. పర్వాలేదనిపించే రీతిలోనే..అల్లు అర్జున్ నటించిన పుష్ప2 బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించిందని చెప్పొచ్చు. విడుదలైన అతి తక్కువ కాలంలోనే రూ.1800 కోట్ల వసూళ్లు సాధించింది. కేవలం హిందీ బెల్ట్‌లోనే ఇది 1,000 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం గమనార్హం. అయితే పుష్ప2 టికెట్ ధరలు చాలా అధికంగా అమ్మారు. అంతేకాకుండా ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల వరకు చూసుకుంటే ఇండస్ట్రీ హిట్ అవదు. ఎందుకంటే పుష్ప మొదటి భాగానికి చాలాచోట్ల నష్టాలు వచ్చాయి. రెండో భాగం పర్వాలేదనిపించేరీతిలోనే ఆడింది.వసూళ్లలో పుష్ప 2 ముందున్నప్పటికీ, టికెట్ల ధరల పెరుగుదల వల్ల కలెక్షన్లు ఎక్కువగా కనిపిస్తాయి. కానీ ఎంతమంది చూశారు అనే కోణంలో చూస్తే మాత్రం బాహుబలి 2 ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. బాహుబలి 2ని థియేటర్లలో సుమారు 10 కోట్ల మందికి పైగా చూశారు. ఇప్పటికీ ఇండియన్ సినిమా చరిత్రలో ఇన్ని కోట్ల టికెట్లు అమ్ముడైన సినిమా మరొకటి లేదు.

# రామ్ చరణ్ బర్త్ డే...నగదు బహుమతిని విరాళంగా ఇచ్చి మంచి మనసు చాటుకున్న చిరు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 41వ పుట్టినరోజు సందర్భంగా మెగా కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ వాతావరణాన్ని సృష్టించారు. అదే సమయంలో ఆయన నటిస్తున్న 'పెద్ది' సినిమా నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేసింది. ఈ గ్లింప్స్‌లో చరణ్ కండలు తిరిగిన శరీరంతో కుస్తీ వీరుడిగా కనిపించడం విశేషం. ఇంతకాలం క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందని భావించిన ఈ సినిమా, ఇప్పుడు మల్లయోధుడి కథతో కొత్త కోణాన్ని చూపించడంతో మూవీపై భారీ హైప్ ఏర్పడింది.మెగాస్టార్ చిరంజీవి తన కుమారుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో భావోద్వేగ



పోస్టు చేశారు. చిన్నతనంలో తన చేయి పట్టుకుని నడిచిన చరణ్, నేడు లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచాడని గర్వంగా పేర్కొన్నారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, దైవభక్తి వంటి లక్షణాలు చరణ్‌ను మరింత గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దాయని కొనియాడారు. అంతేకాదు చరణ్ బర్త్‌డేను మెగాస్టార్ చిరంజీవి ఎంతో అర్థవంతంగా జరిపారు. ఎన్టీఆర్ అవార్డు ద్వారా వచ్చిన రూ.10 లక్షల నగదు బహుమతిని వివిధ ఫౌండేషన్స్‌కి దానం చేస్తూ తన సేవా మనసును మరోసారి చాటుకున్నారు. ఒక స్వచ్ఛంద సంస్థను సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి స్వయంగా ఆహారం వడ్డించి, దుస్తులు పంపిణీ చేశారు.ఓ సినిమా షూటింగ్ సమయంలో రామ్ చరణ్‌ని వృద్ధులు కలవగా, వారిని ఈ రోజు తన బ్లడ్ బ్యాంక్‌కి ఆహ్వానించి వారికి కొత్త బట్టలు పెట్టి స్వయంగా వడ్డించడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ఇదిలా ఉంటే చరణ్ బర్త్ డే సందర్భంగా అల్లు అర్జున్ తన ప్రత్యేక శైలిలో సరదాగా ట్వీట్ చేస్తూ "ఈ ఏడాది 'పెద్ది' నామ సంవత్సరంగా మారాలి" అంటూ విషెస్ చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. అలాగే పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నోవా కూడా తమ కుటుంబం తరపున శుభాకాంక్షలు తెలిపారు.

# సినీ ఇండస్ట్రీలో సమానత్వం లేదు.. మహిళలంటే ఇప్పటికీ చిన్న చూపే

## - సమంత

స్టార్ హీరోయిన్ సమంత సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలు తమ గుర్తింపు కోసం పురుషుల కంటే రెట్టింపు కష్టపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరుల సౌకర్యం కోసం ఆడవారు తమ అభిప్రాయాలను, ఆశయాలను త్యాగం చేయడం ఒక అలవాటుగా మారిపోయిందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి చిన్న విషయానికి క్షమాపణలు చెప్పడం ఆపాలని, కష్టపడి సంపాదించుకున్న గౌరవాన్ని గర్వంగా అనుభవించాలని పిలుపునిచ్చారు.తెలుగు చిత్ర పరిశ్రమలో 'ఏ మాయ చేసావే' చిత్రంతో అడుగుపెట్టి పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగింది నటి సమంత . కేవలం నటిగానే కాకుండా, సామాజిక అంశాలపై గళం విప్పే వ్యక్తిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తాజాగా 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన ఒక



ముఖాముఖిలో పాల్గొన్న సమంత, సినీ రంగంలో మహిళలు ఎదుర్కొం టున్న సవాళ్లు, వారి స్థితిగతులపై అత్యంత ధైర్యంగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.

సమాజంలో లేదా వృత్తిపరమైన రంగాల్లో మహిళలు ఇతరుల సౌకర్యం కోసం తమ సొంత ఇష్టాలను, ఆశయాలను ఎలా వదులుకుంటున్నారో సమంత విడమర్చి చెప్పారు. "మనం ఇతరుల కోసం మన షెడ్యూళ్లను, అభిప్రాయాలను మార్చుకోవడమే కాకుండా, మన లక్ష్యాలను కూడా త్యాగం చేస్తున్నాం. విచారకరమైన విషయం ఏమిటంటే, ఇదొక త్యాగం అని కూడా గుర్తించలేనంతగా మనం దీనికి అలవాటు పడిపోయాం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పురుషుల కంటే పదిరెట్లు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని, ప్రతిదానికీ 'సారీ' చెప్పే ధోరణిని ఇకనైనా వీడాలని ఆమె పిలుపుని చ్చారు. మహిళలు తమ ప్రతిభతో సంపాదించుకున్న గౌరవాన్ని గర్వంగా స్వీకరించాలని సమంత సూచించారు. ఎవరిదో ప్రశంస కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని, తమ హక్కుల కోసం నిరంతరం పోరాడటం కంటే, ఆ హక్కులను స్వేచ్ఛగా అనుభవించే స్థితికి మహిళలు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. లక్ష్యాలను కలిగి ఉండటం బలహీనత కాదని, అది వ్యక్తిత్వానికి బలమని ఆమె స్పష్టం చేశారు. భవిష్యత్తులో సినిమాలను చూసే ధోరణిలో మార్పు రావాలని సమంత కోరుకుంటున్నారు. "మహిళా ప్రధాన చిత్రాలను ఏదో ఒక ప్రత్యేక విభాగంలా (ఫీమేల్ లీడ్) చూడటం ఆపాలి.

# విజయ్-త్రిష వివాదంపై సముద్రఖని క్లారిటీ.. నా మాటలను వక్రీకరించారంటూ



తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విజయ్-త్రిష వివాదంపై ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్రఖని ఎట్టకేలకు స్పందించారు. ఆయన నటించిన తాజా చిత్రం కార్మేని సెల్వం ప్రమోషన్ల సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ అంశంపై స్పష్టత ఇచ్చారు. ఇటీవల ఓ పెళ్లి వేడుకలో విజయ్ , త్రిష కలిసి కనిపించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. అదే సమయంలో సముద్రఖని కొందరితో ఈ విషయం గురించి మాట్లాడుతున్న వీడియో బయటకు రావడంతో వివాదం మొదలైంది. ఆ వీడియోలో విజయ్-త్రిష ప్రవర్తనపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది.అయితే, ఈ ప్రచారాలపై సముద్రఖని క్లారిటీ ఇస్తూ.. "నేను విజయ్‌ను ఎప్పుడూ అవమానించలేదు. నా మాటలను సందర్భానికి సంబంధం లేకుండా కట్ చేసి, తప్పుగా ప్రచారం చేశారు" అని పేర్కొన్నారు.ఆ వీడియోను ఎవరో కావాలనే రికార్డ్ చేసి వైరల్ చేశారని ఆయన ఆరోపించారు. విజయ్‌కు తాను మొదటి నుంచే మద్దతుగా ఉన్నానని, అందుకే కొన్ని విషయాల్లో బాధ వ్యక్తం చేయడం సహజమని సముద్రఖని అన్నారు. వ్యక్తిగత విషయాలను బహిర్గతం చేయడం వల్ల ఎవరికి ఉపయోగం లేదని, ఇలాంటి చర్యలు రాజకీయంగా కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చని అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, తాను చెప్పిన మాటల్లో నిజాయితీ మాత్రమే ఉందని, వాటిపై తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వివరణతో ఈ వివాదానికి కొంతవరకు తెరపడినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి.మొత్తానికి, సముద్రఖని ఇచ్చిన క్లారిటీతో ఈ వివాదం మరో మలుపు తీసుకుంది. ఇప్పుడు ఈ అంశంపై విజయ్ లేదా త్రిష నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాల్సి ఉంది. కాగా, విజయ్ త్రిష కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారని త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కనున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇటీవల విజయ్ భార్య స్టేట్‌మెంట్‌తో వీరి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

# భర్త సినిమాను ప్రేక్షకుల మధ్య చూసిన యామీ గౌతమ్.. తన సీన్ రాగానే సిగ్గుతో ముఖం దాచుకున్న నటి

బాలీవుడ్ నటి యామీ గౌతమ్ తన భర్త ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన భారీ యాక్షన్ చిత్రం 'ధురంధర్ 2: ది రివెంజ్' సక్సెస్‌ను సాధారణ ప్రేక్షకుల మధ్య ఎంజాయ్ చేశారు. మార్చి 19న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టిస్తున్న తరుణంలో, యామీ ముంబైలోని ఒక రద్దీగా ఉన్న థియేటర్‌లో సినిమా చూస్తూ కనిపించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన సోదరి సురిలీ గౌతమ్‌తో కలిసి హౌస్‌ఫుల్ థియేటర్‌కు వెళ్లిన ఆమె, ప్రేక్షకులు తనను గుర్తుపట్టకుండా ఉండేందుకు ముఖాన్ని దాచుకుంటూ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే ఈ చిత్రంలో ఆమె చేసిన 'నర్సు' కామియో రోల్ తెరపై రాగానే పక్కనే ఉన్న సోదరి వీడియో తీయడం



మొదలుపెట్టడంతో, యామీ ఒక్కసారిగా సిగ్గుపడిపోయారు. ఆ సమయంలో తన ముఖాన్ని కవర్ చేసుకుంటూ సోదరిని వారించిన దృశ్యాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ స్పై థ్రిల్లర్‌లో సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్ వంటి అగ్ర నటులు నటించగా, 2026లో ఇది అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ విజయంపై స్పందిస్తూ సురిలీ గౌతమ్ తన సోదరిని 'లక్కీ ఛార్మ్' అని అభివర్ణించగా, యామీ తన ఆనందాన్ని పంచుకున్నారు. ప్రేక్షకుల మధ్యే ఉండి కూడా ఎవరూ గుర్తుపట్టకుండా సినిమాను ఎంజాయ్ చేసిన యామీ గౌతమ్ సరదా వీడియో ఇప్పుడు చేస్తోంది.

# శబ్దాల వెనుక దాగి ఉన్న రహస్యం.. ప్రియదర్శి 'సుయోధన' ఎలా ఉందంటే

టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న నటుడు ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సుయోధన'. ప్రజ్వలా లైన్ క్రియేషన్స్ బ్యానర్‌పై వైఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్, శ్రీరామ నవమి కానుకగా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్రం ఎలా ఉంది అనేది ఒకసారి రివ్యూలో చూద్దాం.కథవరుణ్ (ప్రియదర్శి) సినిమాలకు శబ్దాలను సృష్టించే 'ఫోలే' ఆర్టిస్ట్. అయితే, చిన్నప్పటి నుంచి అతనికి 'సుయోధన' అనే ఒక వింత శబ్దం వినిపిస్తూ, కళ్లముందు దుర్యోధనుడి ఆకారం




కనిపిస్తూ భయపెడుతుంటుంది. వరుణ్ తండ్రి మద్దులూరి ప్రకాష్ (సాయి కుమార్) గొప్ప నాటక కళాకారుడు. కొడుకు భయం పోగొట్టడం కోసం తనకిష్టమైన దుర్యోధన పాత్రలు వేయడం కూడా ఆపేసి రాజకీయాల్లోకి ప్రవేశిస్తారు. వరుణ్ జీవితంలోకి హీరోయిన్ సమిత (ద్రిషిక చందర్) ప్రవేశించిన తర్వాత కథ మలుపు తిరుగుతుంది. తనకు వినిపించే ఆ శబ్దానికి, కనిపించే ఆ రూపానికి తన ప్రాణహానితో సంబంధం ఉందని వరుణ్ గుర్తిస్తాడు. ఈ క్రమంలో తన తండ్రిపై జరిగిన దాడి, దాని వెనుక ఉన్న రాజకీయ కోణాలు, అసలు 'సుయోధన' అంటే ఎవరు అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం సాగుతుంది.

విశ్లేషణతెలుగు తెరపై ఇప్పటివరకు రాని 'ఫోలే' ఆర్టిస్ట్ నేపథ్యాన్ని దర్శకుడు మాధవ్ రెడ్డి ఎంచుకోవడం విశేషం.

# మా పాత్రలతో అవార్డులు గెలిచారు.. మా కష్టాల్లో ఎక్కడున్నారు ట్రాన్స్ బిల్లుపై స్టార్ హీరోల మౌనాన్ని ప్రశ్నించిన నటి




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లు 2026'పై ట్రాన్స్‌జెండర్ నటి, కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డు గ్రహీత నేఘా షాహిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను విడుదల చేసిన ఆమె, తెరపై ట్రాన్స్‌జెండర్ పాత్రలు పోషించి స్టార్‌డమ్ సంపాదించుకున్న నటుల మౌనాన్ని ఘాటుగా ప్రశ్నించారు. ముఖ్యంగా విజయ్ సేతుపతి (సూపర్ డీలక్స్), రాఘవ లారెన్స్ (కాంచన), మరియు కాళిదాస్ జయరామ్ (పావ కదైగల్) వంటి నటులు మా కష్టాలను సినిమాల్లో చూపిస్తూ అవార్డులు, గుర్తింపు పొందుతున్నారని, కానీ నిజ జీవితంలో మా హక్కులకు భంగం కలిగే చట్టాలు వస్తున్నప్పుడు ఎందుకు స్పందించడం లేదని ఆమె నిలదీశారు. మౌనం వహించడం అంటే పరోక్షంగా ఈ అన్యాయానికి మద్దతు తెలపడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

ట్రాన్స్ జెండర్లు తమ గుర్తింపును నిరూపించుకోవడానికి మెడికల్ బోర్డు సర్టిఫికేట్ పొందాలనే నిబంధనను ఆమె తీవ్రంగా తప్పుబట్టింది. సాధారణ వ్యక్తులు ఎవరైనా తమ లింగాన్ని నిరూపించుకోవడానికి ఇలాంటి పరీక్షలు ఎదుర్కొంటున్నారా అని ఆమె ప్రశ్నించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా ఈ బిల్లుపై పునరాలోచించాలని కోరిన నేపథ్యంలో, తాను కూడా డీఎంకే పార్టీ తరపున ఈ పోరాటంలో పాల్గొంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. క్వీర్ కాస్టింగ్ సంస్థ ద్వారా ట్రాన్స్‌జెండర్లకు సినీ అవకాశాల కోసం కృషి చేస్తున్న నేఘా, సినీ పెద్దలు ఇకనైనా తమ సామాజిక బాధ్యతను చేశారు.

# 'నా సోదరుడి ప్రాణం తీసింది'.. రాహుల్ రామకృష్ణ ఆవేదన.. గడ్డి మందును వెంటనే నిషేధించాలని మోదీ, రేవంత్‌కు అభ్యర్థన

తెలంగాణకు చెందిన సినీ నటుడు రాహుల్ రామకృష్ణ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. గడ్డి మందు అని సామాన్య ప్రజానీకం పిలిచే పారాక్వాట్ కలుపు నివారిణి వల్ల రాహుల్ సోదరుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించిన రాహుల్.. వెంటనే ఈ గడ్డి మందును నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.



ఈ మందు తాగిన కేసులు ఎక్కువగా నమోదవుతుండటంతో డాక్టర్లపైనా ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని ఆయన తెలిపారు.

సినీ నటుడు రాహుల్ రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక విజ్ఞప్తి చేశారు. పారాక్వాట్ అనే కలుపు మందును బ్యాన్ చేయాలని కోరారు. ఈ కలుపు నివారిణి కారణంగా తన సోదరుణ్ని కోల్పోయానని చేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com